# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 23, అక్టోబర్ 2023 16 పేజీలు




# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం మహిళలు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు ఉపవాసాలతో పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఇంట్లో దేవుని కుడి కాలు ముందు పెట్టి సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. పట్టణంలోని జంబిగద్దె, విద్యానగర్, పోచమ్మవాడ, కృష్ణనగర్, అశోక్‌నగర్, ధరూర్ క్యాంపు, బట్టివాడ, అరవింద్‌నగర్, బైపాస్‌రోడ్డు, తదితర ప్రాంతాల్లో మహిళలు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించి గొల్లపల్లి రోడ్డులోని, తాతమ్మ వద్ద నిజాంబాద్ రోడ్డులోని చింతకుంట చెరువులో మోతె చెరువులో కండ్లపల్లి చెరువులో తదితర ప్రాంతాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.






# యూత్ ఓట్లపై రాజకీయ పార్టీల ఫోకస్

## యువత ఓట్లతోనే అభ్యర్థుల భవితవ్యం

## నిరుద్యోగులను ఆకర్షించేలా చర్యలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. ప్రపంచంలో అధ్యక్షతరహా ప్రభుత్వం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలు ఉన్నాయి. అధిక జనాభా కలిగిన దేశాల్లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు జరుగుతుంది. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు చేస్తుండడంతో ఓటు ప్రాధాన్యత పెరిగింది.

2 లో..









# యూత్ ఓట్లపై రాజకీయ పక్షాల ఫోకస్

**మొదటి పేజీ తురువాయి..**

ఓటు విలువ వెలకట్టలేనిది. ఎన్నికలు వచ్చాయంటే పండుగ వాతావరణం నెలకొంటుంది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం ఓటర్లపై ఆధారపడి ఉంటుంది. అందుకే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం సర్వసాధారణం. ఒకటికి నాలుగుసార్లు ఓటర్ల ఇండ్ల చుట్టు తిరుగుతూ ఓటు వేసి గెలిపించాలని కోరుతుంటారు. ఈ క్రమంలోనే ప్రతి 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో నవంబర్ 30న శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈసారి ఎన్నికల్లో యువత ఓట్లు ప్రధాన భూమిక వహించనున్నాయి. యూత్ ఓట్లు పెరగడంతో అభ్యర్థుల భవితవ్యం వారిపైనే ఆధారపడిందని అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత అధికారపార్టీ బిఆర్ఎస్ మీద కొంతమేరకు గుర్రుగా ఉంది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించి అమలు చేయలేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు కూడా సకాలంలో జారీ చేయలేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులను అప్రమత్తం చేసి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో, పట్టణాల్లో యూత్‌ను తమవైపు తిప్పుకునేందుకు ఇన్‌చార్జిలను నియమించింది. సదరు ఇన్‌చార్జిలు వారితో నిత్యం మాట్లాడడం చర్చలు చేయడం కొనసాగుతుంది. యువతను అనుకూలంగా మలుచుకోకపోతే జరిగే నష్టాన్ని గుర్తించిన బిఆర్ఎస్ ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో ముందుకు సాగుతుంది. అదే విధంగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీలు కూడా తాము అధికారంలోకి రాగానే పెద్దఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారిని ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నాయి. అభ్యర్థుల గెలుపోటములు యూత్ ఓట్లపై ఆధారపడడంతో రాజకీయ పక్షాలన్ని వారిపైనే ప్రత్యేక దృష్టి సారించాయి.

# సిఎం కేసిఆర్ పరిపాలనలో అవినీతిమయం

**- కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగటం ప్రాజెక్టు అవినీతికి నిదర్శనం**
**- కేసిఆర్ కటకటాల్లోకి వెళ్లడం తథ్యం**
**- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో కెసిఆర్ న్యాయవిచారణ ఎదుర్కోక తప్పదు**
**- శిశుపాలుని మాదిరిగా కెసిఆర్ నూరు తప్పులు చేశారు.**
**- తెలంగాణ ప్రజలు ఓటు అనే ఆయుధంతో కెసిఆర్‌కు శిక్ష విధించనున్నారు.**
**- కేసిఆర్ అసమర్థత తెలంగాణ ప్రజలను అప్పుల ఉబిలోకి నెట్టింది.**
**- కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్‌కు ఏటియం అని బిజెపి నాయకులు అంటూ ఎందుకు విచారణ చేపట్టడం లేదు**
**- బిజెపి,టిఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందమే కారణమా...?**
**- కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అవినీతితో పాటు అప్పుల పాలు అయ్యిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులోని 20వ నెంబర్ పిల్లర్ కుంగిపోవడం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అద్దం పడుతుంది. కెసిఆర్ కమీషన్ల కక్కుర్తి తెలంగాణ ప్రజలను 120 కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో కెసిఆర్ కటకటాల్లోకి వెళ్లడం కాయమని ఎమ్మెల్సీ జోస్యం చెప్పారు. కెసిఆర్ నూరు తప్పులు చేశారని శిశుపాలుని వద జరిగినట్టుగా తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు ఓటు అనే విష్ణు చక్రంతో శిక్ష విధించనున్నారు. సముద్రంలో వృదాగా కలుస్తున్న గోదావరి జలాలను ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు హైదరాబాద్ పారిశ్రామిక అవసరాలను తీర్చడంతో పాటు తాగునీరు అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుమీద చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును 38 వేల కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపొందించారని గుర్తు చేశారు. ప్రాణహిత ప్రాజెక్టు నుండి కేవలం ఒక్క లిఫ్ట్ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉన్నప్పటికీ కెసిఆర్ రీ డిజైనింగ్ పేరుతో మేడిగడ్డ అన్నారం సుందిళ్ల లిఫ్టులు నిర్మించి తెలంగాణ ప్రజలపై భారం మోపారు. 2021-22లో వరదలు వచ్చినప్పుడు మేడిగడ్డ నుండి అన్నారం వరకు అప్రోచ్ కెనాల్ సేఫ్టీ వాల్ పోయింది. మేడిగడ్డ కరకట్ట 11 పంపుసెట్టు మునిగిపోయాయి. సిఎల్పీ ఆధ్వర్యంలో మేడిగడ్డను పరిశీలించేందుకు కూడా అనుమతి ఇవ్వలేదన్నారు. నీళ్లలో మునిగిన మోటార్ల నష్టం ఎంత అనే అంశాన్ని శాస్త్రీయంగా నిర్ధారించలేదని, ఎన్ని మోటర్లు పునరుద్ధరించారు కూడా ఎవరికీ తెలియదని మేడిగడ్డ 20వ పిల్లర్ వద్ద కుంగడంతో ఇరువైపులా పిల్లర్లపై ప్రభావం పడింది. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక లోపం నిర్మాణ లోపం అవినీతి ప్రత్యక్షంగా కనబడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు శ్రీరాంనగర్ ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు నేటికి చెక్కుచెదరలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నా మేథో మథనం నా సొంత ఆలోచన నా సూచనలకు అనుగుణంగా నిర్మాణం జరిగిందని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రాజెక్టు నిర్మాణ లోపానికి కెసిఆర్ బాధ్యత వహించాలని అన్నారు. కెసిఆర్ ఏ పనిచేస్తే ఎంత కమీషన్లు వస్తాయి అని ఆలోచిస్తారని తప్పా ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యంపై దృష్టి సారించకపోవడంతో పిల్లర్లు కుంగిపోయే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అప్పులు ఇచ్చిన కార్పొరేషన్లు అన్ని రిజర్వ్ బ్యాంకు పరిధిలో పనిచేస్తాయి ఏదైనా అవకతవకలు జరిగినప్పుడు సిబిఐ విచారణ చేపట్టే అవకాశం ఉన్నకేంద్రం ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్‌కు ఏటియం అని ప్రదానమంత్రి మోడీ అమిత్‌షా నిర్మల సీతారమన్ తరచూ ప్రకటనలు చేస్తూ, అవినీతికి ఆధారమని చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ అవినీతి ప్రాజెక్టు అంటూ విమర్శలు చేస్తున్న బిజెపి నాయకులు సిబిఐ విచారణ ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు సాంకేతిక లోపం నిర్మాణం లోపం, అవినీతిపై విచారణ చేపడుతామన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పూర్తిస్థాయిలో కెసిఆర్ బాధ్యత వహించాలన్నారు. స్థానిక శాసనసభ్యుడిని, ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేలా నిజాలను వెలికి తీసే మీడియాను సైతం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడానికి అనుమతించకపోవడానికి కారణం ఏమిటనీ నిలదీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోపతాపాలుంటే గెలిపించి నిలదీయండి

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తన పట్ల ఎవరికైనా కోపతాపాలుంటే ఎన్నికల్లో తనను గెలిపించి నాలుగు గోడల మధ్య నిలదీయాలని, ఇప్పుడు మాత్రం వాటన్నింటిని పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని మానుకోట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. గూడూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కావాలని ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, తన వల్ల ఎవరు ఇబ్బంది పడ్డా, మనస్తాపం చెందిన తనను అర్థం చేసుకొని క్షమించాలని కోరారు. ఇటీవల పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ఎంపిపి, జెడ్పీటీసీలు పండగ తర్వాత అందరితో కలిసి పనిచేస్తారని, ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. గతంలో మండలం నుండి తనకు ఐదు వేల మెజారిటీ ఇస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేవని, కొన్ని సమస్యల నేపథ్యంలో కొందరు నాయకులు కార్యక్రమాలకు రాలేకపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు మంత్రులు కూడా వారితో మాట్లాడు తున్నారని, మూడోసారి కూడా శంకర్‌నాయక్‌ను గెలిపించు కోవడానికి ఏకతాటిపై నిలిచి పని చేయాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉంటే గోస పడక తప్ప దన్న విషయం పార్టీ శ్రేణులు గుర్తించా లని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వరసగా ఎన్నికలు రాబోతు న్నాయని, దీనిని ధృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో పార్టీ మండల అధ్యక్ష, కార్య దర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, సంపత్‌రావు, ఆరె వీరన్న, నర్సింహనాయక్, రహీం, వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాల్లో మహిళా మణులు ఎంతో సంతోషంగా దాండియా కోలాటాలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## జగిత్యాల బిజెపి అభ్యర్థిగా భోగ శ్రావణి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా భోగ శ్రావణిని అధిష్టానం ఆదివారం ఎంపిక చేసింది. జగిత్యాల బిజెపి అభ్యర్థిగా అనేకమంది ఆశావాహులు ఉండగా అధిష్టానం ఆదివారం రాష్ట్రంలో బిజెపి అభ్యర్దులను 52 మందిని తొలి జాబితాలో ఎంపిక చేయగా అందులో భోగ శ్రావణి పేరును ఎంపిక చేశారు. కాగా భర్త పేరు భోగ ప్రవీణ్‌కుమార్, వయస్సు 31, ఆమె 10వ తరగతి సరస్వతి శిశుమందిర్ వెల్గటూర్‌లో చదువుకుంది. బిడిఎస్ (డెంటల్ సర్జన్) మేఘన డెంటల్ కాలేజి నిజామాబాద్‌లో చేసింది. జగిత్యాల మున్సిపల్ 37వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపు 2020 జనవరి. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జనవరి 2020-2023 జనవరి వరకు చేసింది. మార్చి 2023లో కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ సమక్షంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. మార్చి 2023 బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియామకం అవడం జరిగింది. వారి కుటుంబ వివరాలు మామ భోగ వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ జగిత్యాల, మాజీ టిడిపి అసెంబ్లీ కన్వీనర్ జగిత్యాల, తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యాక్షులు. భర్త డా. భోగ ప్రవీణ్ మాజీ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, సోషల్ వర్కర్, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఘనంగా కొమురంభీం జయంతి వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్22, ప్రభాతవార్త*

ఆదివాసి పోరాట యెధుడు కొమురంభీం122వ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. స్థానిక ఎటిగడ్డతండాలో ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడుబోడ రవికుమార్ మాట్లాడుతూ.. ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వంపురుడుపోసుకుంటుందన్నారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించినవిప్లవ వీరుడు కొమురంభీం అన్నారు. ఏనాటికైనా చచ్చేదే అని బ్రతుకు కంటే చావే గొప్పదంటూ తోటివారిలో ఉద్యమస్ఫూర్తిని రగిల్చి బ్రిటిష్‌వారిపై ఎదురు తిరిగాడన్నారు. జోడేఘాట్ కేంద్రంగాకొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం పాలకులపై గెరిల్లా పోరాటాలు చేశాడన్నారు. ఆదివాసిలహక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించాడని కొమురంభీం ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన గండ్ర దంపతులు

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*

భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రతి ఏటా మాదిరిగా ఈ రోజు దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను భూపాలపల్లి జిల్లా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. గండ్ర దంపతులు సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గ ఇంచార్జిలకు దిశ, నిర్దేశం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మరో కొద్ది రోజుల్లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో రాష్ట్ర ఎన్నికల కమిటీ నిబంధనలకు లోబడి రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ స్థానాలకు ఉన్న ఇంచార్జిలకు ఆదివారం రాష్ట్ర బిఆర్ఎస్ అధిష్టానం దిశ నిర్దేశం చేసింది.

అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు వర్ధినేని రవీందర్‌రావులు హైదరాబాద్ జలవిహార్‌లో జరిగిన దిశ నిర్దేశ కార్యక్రమానికి హాజరైయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి గ్రామ అభివృద్దే లక్ష్యంగా సబ్బండ వర్గాలకు స్వయం ఉపాధిలో ప్రతిపత్తి కల్పిస్తూ అందరితో మమేకమై ముందుకు సాగాలని అధిష్టానం సూచించినట్లు బండ శ్రీనివాస్ ప్రభాతవార్తకు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పలు స్వచ్ఛంద స ంస్థల చేసిన సర్వేలో బిఆర్ఎస్ పార్టీ మంచి మెజార్టీతో విజయం సాధించబోతున్నదని, హుజురాబాద్‌కు డిసెంబర్ 3 తర్వాత రాజయోగం పట్టబోతున్నదని బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. రానున్న 30రోజుల పాటు అందరు ఐకమత్యంగా ఉండి, కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని అధిష్టానం ఆదేశించినట్లు తెలిపారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## - చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్

**గంగాధర ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈమేరకు గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామానికి చెందిన 100 మంది బిజేపి, కాంగ్రెస్ నాయకులు గులాబి ఖండువా కప్పుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.



# దసరా పండగ ఆనందంగా జరుపుకోవాలి

## - దసరా పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

**గంగాధర ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగలను ఆనందంగా జరుపుకోవాలని గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు. ఈ సందర్భంగా గంగాధర నుండి ఊర్లకు వెళ్లే ప్రజలకుదొంగతనాల నివారణ గురించి గంగాధర పోలీసులు పలు విజ్ఞప్తులు సూచనలు చేశారు. వీలైనంత వరకు మీ విలువైన వస్తువులను నగదు బంగారు అభరణాలను వెంట తీసుకెళ్లాలని అన్నారు. బీరువా తాళం చేవులు బీరువ పైన కాని, బట్టల కింద కాని పెట్టకుండా వెంట తీసుకువెళ్లడం మంచిదని అన్నారు. వాహనాల తాళం చెవులు కూడా వెంట తీసుకెళ్లాలని నాసిరకం తాళాలు వాడకుండా నాణ్యమైన తాళం వేసి కనిపించకుండా సరిగా వేయాలని సూచించారు. ఇంట్లో మనుషులు ఉన్నట్టుగా ఇంటి తలుపులు ముందు చెప్పులు విడువాలని తెలిపారు. బయటి గేటుకు లోపలి నుండి తాళం వేయాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో ఒక లైటు ఆన్ చేసి ఉంచాలని తెలిపారు. పేపర్ బాయ్, మిల్క్‌బాయ్ వారిని రావోద్దని చెప్పాలని అన్నారు. వెళ్లేటప్పుడు మీకు నమ్మకస్తులు అయిన వారితో ఇంటిని గమనించాలని చెప్పాలని అన్నారు.మీరు ఊర్లో ఉన్నప్పుడు కూడా మీ పక్కన వారికి కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఆడవారు బయట ముగ్గులు వేస్తున్నప్పుడు మెడలో ఉన్న బంగారు అభరణాలను మీ కొంగుతో కవర్ చేసుకోవాలని అన్నారు. సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇంటికి మరింతా భద్రత ఉంటుందని, అలాగే ఆ దృష్యాలను మీ మొబైల్ ఫోన్ ద్వారా మీరు ఇంటిని పర్యవేక్షించవచ్చని అన్నారు. బస్సు లేదా రైలు ప్రయాణం చేసే క్రమంలో అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను తీసుకోవద్దని అన్నారు. విలువైన వస్తువులు బ్యాగులో ఉంటే అవి దగ్గరలో పెట్టుకోవడం మంచిదని కోరారు. ఎవరి మీదైన అనుమానం కలిగితే తక్షణమే 100కు గాని గంగాధర పోలీస్ నెంబర్ 8712670768 లను సంప్రదించాలని కోరారు.



# ఊరురా సద్దుల బతుకమ్మ సంబరాలు

## - ఆడిపాడిన మహిళలు

**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట బతుకమ్మలను పేర్చి మహిళలు వేడుకలను నిర్వహించారు. అమావాస్య నుండి తొమ్మిది రోజులపాటు ఒక్కొక్క పేరుతో బతుకమ్మ పండుగ జరుపుకోవడం ప్రత్యేకత అని అన్నారు. ఆటలాడుకోవడం సాంప్రదాయం ఇందులో భాగంగానే చివరి రోజు సద్దుల బతుకమ్మ పండగ ముగుస్తుందని అన్నారు. ఆ రోజుఉదయం నుండి చిన్న పెద్ద తీరొక్క పువ్వులతను సమకూర్చుకుని బతుకమ్మలను తయారు చేసి వీదులలో మహిళలందరూ ఒకేచోట బతుకమ్మ పాటలతో డిజే సాంగులతో ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



# సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి అసెంబ్లి బిఆర్ఎస్అభ్యర్థి సుంకె రవిశంకర్‌కుట్రస్మా సంపూర్ణ మద్దతు ఇస్తుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఈ మేరకు చొప్పదండి మండలంలోనిఅత్యవసర ట్రస్మా సమావేశంలో ఆయన మాట్లాడారు. చొప్పదండి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా రవిశంకర్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని అన్నారు. గతంలో ఆయన పాఠశాల కరస్పాండెంట్‌గా సేవలను అందించారని అదే స్ఫూర్తితో ఆయనను ఎమ్మెల్యేగా అందరి సహకారంతో గత ఎన్నికల్లో గెలిపించుకున్నామని అన్నారు. ఈ సారి మళ్లీ సుంకె రవిశంకర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవల్సిన నైతికబాధ్యత మన సభ్యులపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనగెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, కోశాదికారి కునమల్ల దేవానంద్, ఉపాధ్యాక్షులు తమ్మిడి కనకరాజు, కరస్పాండెంట్లు నాగరాజు, కుర్మచలం రత్నాకర్, ఎస్‌విజేసి కళాశాల డైరెక్టర్ సింహచలం హరికృష్ణ, ఒడ్నాల నవీన్ కుమార్, సురేందర్, సిరిపురం శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులుగా కెల్లెటి లచ్చయ్య

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మండల కుమ్మరి శాలివాహన సంఘము మండల అధ్యక్షులుగా కెల్లేటి లచ్చయ్య ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఆర్నకొండ కరుణాకర్, ఇతర కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నార్లపురం చంద్రమౌళి, గొల్లపల్లి లక్ష్మీనారాయణ, కోరేపు సత్యనారాయణ, ఇటిక్యాల రాజయ్య, తాళ్లపల్లి కనకయ్య, సిరికొండ రాజు, సిరికొండ బాలు, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఐ రంజీత్

**కమలాపూర్, ప్రభాత వార్త:** సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ చెరువు కట్టమీద మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్ ఆధ ్వర్యంలో సిఐ రంజీత్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి ఆడుకునే పండుగ బతుకమ్మ అన్నారు. ఒకప్పుడు తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తం కావడం గర్వంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్లను సీజ్ చేసిన తహాశీల్దార్..

**వీణవంక, ప్రభాత వార్త:** ఇసుకను మానేరు వాగు రీచ్ ల నుండి కొండపాక ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రీన్ ట్రిబ్యునల్ అమలులో ఉన్నందున ఆదివారం మానేరు వాగు టిప్పర్ల ద్వారా తరలిస్తుండగా గమనించిన గ్రామస్తులు వాటిని అడ్డుకుని తహాశీల్దార్ కు ఫిర్యాదు చేయగా, సంఘటన స్థలానికి చేరుకుని వాటిని సీజ్ చేసి ఎస్ఐ ఆసిఫ్‌కు అప్పగించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



ఎలిగేడు,ప్రభాతవార్త :

ఆదివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహములో సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బల్మూరి వెంకటరమణరావు,పెద్దపల్లి మండలం కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. వీరికి విజయ రమణారావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త :

సద్దుల బతుకమ్మ వేడుకలు,ఈ మేరకు ఆదివారం రోజున ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో రామ రామ ఉయ్యాలో అని పాటలు పాడుకుంటూ,బతుకమ్మ పాటలతోఓ ఆటలు ఆడారు. అనంతరం వాయున్యం ఇచ్చుకుంటూ,సత్తు ముద్దలను పంచిపెట్టారు.

## శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తా



మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీదర్‌బాబు గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ డివిజన్ అద్యక్షుడు మాచిడి రవితేజగౌడ్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో డివిజన్ బిసిసెల్ అద్యక్షునిగా నియామాక పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన బిసిసెల్ నాయకులు గోటికార్ కిషన్, పెండ్యాల మహేష్‌గౌడ్‌లతో పాటు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గలోని బిసిలందరిని ఏకతాటి పైకి తీసుకచ్చి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా నాయకులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, జమీల్ అహ్మద్ పేరవేన లింగయ్యయాదవ్, ఎరుకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవాలయంలో వైభవంగా గోపాలకాల్వలు

మంథని - ప్రభాతవార్త



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన ఆదివారం మంథని పట్టణంలో మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహన్ని పట్టణంలో ఊరేగించి గోపాలకాల్వలను నిర్వహించారు. ఈసందర్భ ంగా స్థానిక రావులచెరువు కట్టవీధినుండి పట్టణ పురవీధుల నుండి అమ్మవారిని శోభాయాత్ర నిర్వహించారు. మందాట, తమ్మచెరువుకట్ట, పెంజరుకట్ట, లక్ష్మినారాయణస్వామి దేవాలయం వద్ద గోపాలకాల్వలో భాగంగా ఊట్టికొట్టారు ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు నృత్యాలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## వైభవోపేతంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు దుర్గామాత మండపాల వద్ద దేవీ శరన్నరాత్రోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయం, త్రిశక్తి



ఆలయం, కల్లూర్‌రోడ్ దుర్గాలయ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, సాముహిక కుంకుమార్చనలు చేపట్టారు. త్రిశక్తి మాతాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆయన సతీమణి సరోజనలు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ, గజ వాహనాలపై ఊరేగిన శ్రీవారు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ఆంజనేయ వాహనంపై, శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో గజ వాహనాలపై ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరాలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు స్వామివారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలుకగా, స్వామివారిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, ఇందుర్తి లక్ష్మీనర్సిహాచారి, నిర్వాహకులు బూర్గు రామస్వామిగౌడ్, భూంరెడ్డి, మోహన్, గంగాధర్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కవితకు లేదు



కోరుట్ల, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్య కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసి సంవత్సరాల తరబడి జైలు జీవితాన్ని గడిపినటువంటి గాంధీ, నెహ్రూ కుటుంబం త్యాగాలకు మారుపేరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసి ప్రజల కోసం రాజకీయాలు చేస్తున్నారని, పదవుల కోసం కాదని, అటువంటి రాహుల్‌గాంధీపై కవిత విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, టీఆర్ఎస్ పార్టీకి త్వరలోనే బుద్ధి చెదుతారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన జెడ్పీటిసి..



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ప్రతిష్టింపజేసిన దుర్గామాతను జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట మండల జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులకు రూ. 5000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వొల్లాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ రహమాన్, పంజాల ప్రవీణ్, రైతు సమన్వయ, కమిటి అధ్యక్షులు కస్తూరి రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబుకు.. విజయతిలకం దిద్దిన మహిళలు..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో ఆదివారం రాత్రి జమ్మికుంట కళాశాల మైదానంలో అట్టహసంగా జరుగుతున్న బతుకమ్మ ఆట, పాటల ఉత్సావాల్లో మహిళందరికి అభివాదం చేసి, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబుకు మహిళలు సాధార స్వాగతం పలికారు. ఆటలాడుతున్న మహిళలలో కొందరు తల్లులు బతుకమ్మల మీద ఉన్న గౌరమ్మ తల్లి దగ్గరి కుంకుమ తీసి, ప్రణవ్‌బాబుకు నుదుటన విజయ తిలకం దిద్దారు. మైదానంలో ఒక్కటేసారి నినాదాలతో హోరెత్తిపోయాయి.

మీ అందరి ఆశీస్సులతో చిన్నవాన్నైన మీ బిడ్డను ఆశీర్వదించండి నేను మీ పట్ల నాయకునిగా చలమని కాను, నియోజకవర్గ ప్రజల సేవకునిగా, మీ వద్ద పేరు తెచ్చుకుంటాను. నాకు ప్రజల సేవే ముఖ్యం. నియోజకవర్గ గ్రామాల అభివృద్ధే ముఖ్యం.

నాకు ఇతర రాజకీయ పార్టీలతో కక్షలు, కారపన్యలు లేవు. నాకు డబ్బు సంపాదన అంతకన్న అవసరం లేదు. నా తాత సింగాపూర్ రాజేశ్వర్‌రావు ఆశయాల కొనసాగింపుకు మీ బిడ్డగా మీ సేవ చేసుకోవడానికి ముందుకు వచ్చాను నన్ను ఆధారించండి.. ఆశీర్వదించండి. మీ ఋణం తీర్చుకునే బాధ్యత కల్పించండి అంటూ ప్రణవ్‌బాబు మాట్లాడిన మాటలు బతుకమ్మ ఆడుతున్న మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇంక నేను చాలా ప్రాంతాలు తిరిగేది ఉంది. నా తల్లులను, నా అక్కలను, నా చెల్లెమ్మలను కలిసేది ఉంది. అంటూ అక్కడి నుండి వెళ్లిపోయారు. ప్రణవ్‌బాబు వెంట యండి సలీంపాషా, సుంకరి రమేష్, ఎగ్గటి శ్రీనివాస్, ఇమ్రాన్, సత్తిరెడ్డి, పూదరి శివ, రేణుకగౌడ్, సన్నిలతో పాటు పలువురు పాల్గొన్నారు.




# హక్కులపై అవగాహన అవసరం

### టిపిసిఎ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

పెన్షనర్లు,సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన ఉంటే హక్కులను సాధించుకోవచ్చని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టిఎన్జీవో జిల్లా భవన్ సమావేశ మందిరంలో పెన్షనర్లకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బతుకమ్మ,దసరా పండుగల సందర్భంగా జిల్లాలోని సీనియర్ సిటిజెన్లకు,పెన్షనర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు.పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం చట్టాలపై టిపిసిఎ జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ హక్కులకు భంగం వాటిల్లుతున్నా చట్టాలపై అవగాహన లేమితో లోలోన కుమిలిపోతున్నారని ఈ నేపథ్యంలో రాజ్యాంగ హక్కులు,రక్షణలు,చట్టాలపై రక్షణలు ఉన్నా వాటిపై అవగాహన లేక వినియోగించుకోలేక పోతున్నారన్నారు.హిందూ ఆడాప్షన్ మెయింటెనెన్స్ యాక్ట్ 1956 సెక్షన్ 20,క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ 1973 లోని సెక్షన్ 125 చట్టాల్లో తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011లోని రక్షణలను వివరాలను తెలిపారు.అవగాహన కలిగి ఉంటేనే హక్కులు వినియోగించుకోగలమన్నారు.ఈ సదస్సులో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,ఉపాధ్యాక్షులు వెలుముల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ అశోక్‌రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్,మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్,రాజ్‌మోహన్,సైఫోద్దిన్,లక్ష్మినారాయణ,సత్యనారాయణ,విజయలక్ష్మి,దేవేంధర్‌రావు,నారాయణ,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈనెలలో రెండు పెద్ద పండుగలు జరపబడుతాయి.ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు,ఇటువైపు అంతా పండుగ సంబరాలు,కుటుంబ కోలాహలాలు, కలయకలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ,మరొకటి దసరా(విజయదశమి) అయితే బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక.పిల్లలు మహిళలు రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు అనే పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపూలు,సద్దుల బతుకమ్మ,తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా చెరువులో నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు ,ప్రేమ, స్నేహం ,బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి,భయం, తెలంగాణ రాష్ట్ర వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు.బతుకమ్మ పండుల ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ.పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి,భూమితో,జలంతో,మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది.ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు,బొడ్డెమ్మ (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ)ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు రెండు రోజులుగా తంగేడు పువ్వును సేకరించారు. మహిళలు తమ ఇళ్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు బతుకమ్మలను అందంగా అలంకరించారు.సాయంత్రం వేళలో పలు వీధుల్లో డిజె సౌండ్స్ ఏర్పాటు చేసి బతుకమ్మ ఆడారు.సాయంత్రం నుండి రాత్రి వరకు బతుకమ్మ ఆడి బతుకమ్మలతో ఊరేగింపుగా గోదావరి వరకు వెళ్లారు.గోదావరి తీరాన మరోసారి కాసేపు బతుకమ్మ ఆడిన మహిళలు బతుకమ్మలను గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రతి వీధిలో డిజె



చప్పుల్లతో మహిళలు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు.

## చొప్పదండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొడిగ శోభను ప్రకటించడం పట్ల హర్షం వెలుబుచ్చిన బిజెపి నాయకులు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

బిజెపి జాతీయ ఎన్నికల కమిటీ 52 మంది మొదటి లిస్టులో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభను ప్రకటించినందుకు కొడిమ్యాల మండలం లోని బిజెపి నాయకులు హర్షం ప్రకటించారు.

ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. హర్షం వెల్లుబుచ్చిన వారిలో బిజెపి పార్టీ నాయకులు వద్లకొండ బుచ్చిరాములు, సురుగు శ్రీనివాస్,నాగరాజు,శేఖర్,కుంట అశోక్,డబ్బు గౌతమ్‌రెడ్డి, ఎలగుర్తి రవి,కడారి రఘుపతిరెడ్డి,పరశురాములు,మొగిలి మల్లేషం, అంకం పద్మ,నాంపల్లి రాజేశం, శ్రీనివాస్‌చారి,మచ్చ రాజు, మహేంధర్, భూమేష్,భోగ రాకేష్,పిట్టల శ్రీనివాస్, ఓరగంటి సాయి కిరణ్‌కుమార్, బండపల్లి అంజయ్య,అభినాష్,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల పొలాస గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలాస గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,గ్రామ శాఖ అధ్యక్షులు రామ్‌శంకర్,మాజీ సర్పంచ్ నరేష్,ఎంసి డైరెక్టర్ జైరామ్ సురేష్,ప్యాక్స్ డైరెక్టర్ పొచమల్లయ్య,నాయకులు రెంటం సత్యనారాయణ,శ్యామ్,అనుపూరం సత్యనారాయణ, పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఊరేగింపుగా తరలివెళ్లి చెరువులలో నిమజ్జనం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల అనంతరం సద్దుల బతుకమ్మ వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆయా చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు చెరువుల వద్ద లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్థానిక ఎస్సై మహేష్ చెరువుల వద్ద ఏలాంటి సంఘటనలు జరుగకుండా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

## మహాగౌరి రూపంలో అమ్మవారు



**ధర్మపురి,ప్రభాతవార్త :**

దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించగా 8వ రోజు అమ్మవారు మహాగౌరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం వేళలో అర్చకులు దేవాలయంలో కలశ స్థాపన,విశ్వక్షేన పూజలు,దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,అభివృద్ధి కమిటీ సభ్యులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట్ గ్రామానికి చెందిన మానాల రాజనర్సయ్య,గొల్లపల్లి మహేష్,గంగవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట ఎంపిటిసి సురేందర్‌రెడ్డి,సర్పంచ్ తిరుపతి,ఎఎంసి డైరెక్టర్ రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ముంజం వేణు, నాయకులు గంగారెడ్డి, చంద్రారెడ్డి, వినోద్, లక్ష్మణ్, చంద్రయ్య, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన భూస సత్తయ్య గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, నాయకులు శ్రీనివాస్, గంగరాజాం, మల్లేష్,తిరుపతి,మహేష్,తదితరులు ఉన్నారు. జగిత్యాల పట్టణ 35వ వార్డుకి చెందిన బండపల్లి గోపాల్,అనారోగ్యంతో మరణించగా,కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మామ సోదరి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# కోరుట్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్వింద్ ధర్మపురి

-ఘనంగా సంబురాలు

## జరుపుకున్న బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ కేంద్ర అధిష్టానం కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే స్థానాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్‌ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బిజెపి శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తామని కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చెల్లపల్లి సుఖేందర్‌గౌడ్, జిల్లా కన్వీనర్ యాదగిరిబాబు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, నాయకులు గుంటుక సదాశివ్, జెఎన్.సునీత, కుడుకుల రఘు, తోట ప్రసాద్, శ్రీరామ్, శివ, ఇల్లెందుల శ్రీనివాస్, సుంకెటి విజయ్, బొడ్ల నాగేష్, లోలపు అనిల్, ఆర్మూర్ రంజిత్, జెట్టి రూపేష్, కలికోట



శ్రీకాంత్, భీమనాతి విజయ్, నూనె క్రాంతి, కోయల్కర్ లింగేశ్వర్, కలాలి రాజరెడ్డి, లావణ్య, పుల్ల సౌజన్య, వరలక్ష్మి, సునీత, మనోజ్, వివేక్, తిరుమల, యమ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో..**

బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్ఠానం ధర్మపురి అర్వింద్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత విగ్రహం వద్ద బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్, తోట నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, సంతోష్, గంగరాజం, ఎర్ర రాధ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే టికెట్ ప్రస్తుత ఎంపి అర్వింద్ ధర్మపురికి కేటాయించడం పట్ల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు వేములకుర్తి గ్రామంలో ఆదివారం బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు బట్టు జకరయ్య మాట్లాడుతూ ధర్మపురి అర్వింద్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉడుత రాజు, మారుతి, శక్తి కేంద్రాల ఇంచార్జిలు కోటగిరి వెంకటస్వామి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు మాలెపు శ్రీనివాస్‌చారి, బూత్ అధ్యక్షుడు పొన్నం గణేష్, అప్పని అనిల్, దొనికెని మహేందర్, పుప్పాల రాజు, నాంపల్లి గణేష్, దెశెట్టి రాజన్న, నర్సయ్య, సాయికుమార్, నగేష్, అజయ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



## లయన్స్‌క్లబ్‌కు ఆధునిక బెడ్ అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన నాయిని అంజాగౌడ్ స్మారకార్థం అతని కుటుంబ సభ్యులు రోగులకు ఉపయోగపడే ఆధునిక బెడ్, ఆక్సిజన్ అందించడానికి విలువైన సామాగ్రిని మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు అంజాగౌడ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతాయి

### -నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతాయని నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సున్నం సవ్యశ్రీ అత్తమ్మ, నాయకుడు సున్నం సత్యం తల్లి సున్నం మల్లమ్మ స్మారకార్థం విజయదశమి పండగ సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. కాగా ఇట్టి పోటీలలో గెలుపొందిన విజేతలకు ట్రోఫిలతో పాటు నగదు బహుమతిని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సున్నం సత్యం, యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న, దెశెట్టి రాజరెడ్డిలు రామకృష్ణను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ అందుగుల నాగేష్, ఆలయ కమిటి చైర్మెన్ నరేందర్, రాధారపు ప్రభాకర్, పుప్పాల వెంకటేష్, దెశెట్టి రవి, బర్ల నాగేష్, పెంట మహేష్, కారం ఇంద్రయ్య, ఆరె సురేందర్, కల్లెడ నరేందర్, అడ్వాల రాము, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ- ద్విచక్ర వాహనం ఢీ

### -ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామ శివారులో ఆదివారం లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై ఉమాసాగర్ కథనం ప్రకారం జగిత్యాల నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న లారీని మండలంలోని రాజేశ్వర్‌రావుపేట బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న టిఎస్01ఇహెచ్7523 నెంబర్ గల ద్విచక్ర వాహనం కారును ఓవర్ టెక్ చెయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో శాఖాపురం రంజిత్(23) అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి సంజయ్ తీవ్ర గాయాల పాలుకాగా అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా మృతుడు శాఖాపురం రంజిత్ కామారెడ్డిలో హర్వెస్టర్ నడుపుతూ దసరా పండుగ సందర్భంగా తన స్వగ్రామమైన బీర్పూర్ గ్రామానికి వెళ్తుండగా ఇట్టి ప్రమాదం జరిగింది.

## సంతోషంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతికి చిహ్నంగా పూలతో జరుపుకుని సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదవరోజు పెద్ద బతుకమ్మతో మహిళలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలు పేర్చి ఆనందంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఒక్కొక్క పువ్వు వేసి చందమామ వెయ్యి జాములాయే చందమామ అని మహిళలు ఉయ్యాల ఆటపాటలతో ఆనందాలు విరిసేలా తెలంగాణ మహిళల పూల పండుగను సంతోషంగా జరుపుకున్నారు. సుల్తాన్‌పూర్‌లో ఎంపీపీ తానుపర్తి స్రవంతి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,సర్పంచి సింధుజ,మహిళా సర్పంచులు కావేరి,ఎల్లవ్వ,శ్వేత,ప్రభావతులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు.

## కేసీఆర్ పై అభిమానాన్ని చాటుకున్న నాయకుడు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో కళ్లెం శ్రీనివాసరెడ్డి కేసీఆర్ పై ఉన్న మమకారాన్ని బతు కమ్మ రూపంలో వివరించారు. ప్రజలకు ఇన్ని రకాలుగా పథకాలను సేవల రూపంలో అందిస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవతో అభివృద్ధి పథంలోకి నడిపిస్తుందని వివరించారు. మళ్లీ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి పట్టం కడతారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఆదరించి దీవిస్తారని పేర్కొన్నారు.

## కొండగట్టు ఆలయంలో రెండు రోజులు ప్రత్యేక సేవలు నిలిపివేత

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో విజయదశమి సందర్భంగా ఈనెల 23, 24 న ఆలయంలో అభిషేకాలు, వ్రతాలు, కుంకుమ పూజ, శావ సేవలు నిలిపివేస్తున్నట్లు తిరిగి ఈనెల 25న బుధవారం నుండి యధావిధిగా సేవలు కూడా సాగిస్తామని కొండగట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## అవయవ దాతలకు లయన్స్‌క్లబ్ ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అవయవదానం చేయడానికి ముందుకు వచ్చిన మార్గం గంగు, పెద్దగంటి మౌనిక, పెద్ద గంటి జమున, కోట లాస్యలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అవయవ దానానికి ముందుకు రావడం గొప్ప నిర్ణయమని వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సతీష్ యాదవ్, రాజేశుని రజినికాంత్, మారుపాక రమేష్, జలంధర్‌లు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇ బ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన చెట్‌పల్లి గోపి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి స్నేహితులైన 2002-03 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వారు గోపి కుటుంబ సభ్యులను ఆదివారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 40వేలను ఆర్థిక సాయంగా నిలిచి అండగా నిలిచారు. కాగా గ్రామస్తులు, తదితరులు వారిని అభినందించారు.

## ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మను ఆదివారం నిర్వహించారు. మహిళలు అలంకరించి బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ రామ రామ ఉయ్యాలో అని పాటలు పాడారు. ముఖ్య కూడలి వద్ద బతుకమ్మల నుంచి సంబరాలు జరుపుకున్నారు. నిర్వాహకులు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మలతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగిశాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పురవీధులు పూలవనంగా మారాయి. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడి పాటలు పాడారు. ప్రతి ఇల్లు పూల పరిమళంగా మారింది. పట్టణ కూడళ్లల్లో మధురంగా వినిపించిన పాటలకు అందరూ జత కలిపి నారి శక్తిగా స్ఫూర్తిగా అడుగులు వేశారు. కులమతాలకతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పెట్టాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వాడవాడలా కోలాటాల మధ్య మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. మహిళలు సెల్ఫీలకు ఉత్సాహం కనబరిచారు. తంగేడు, గునుగు, పూలు, బంతిపూలు, పట్టుకుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ స్నేహ బంధం, అప్యాయతలు, భక్తి భావం, చరిత్ర పురాణాలు మేలవించాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల వార్త

## మల్యాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు


**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలంలో ఆదివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా మహిళలు, చిన్నారులు బతుకమ్మలను వివిధ రంగుల పూలతో పేర్చి భక్తిశ్రద్ధలతో పూజించి ఆటపాటలతో వేడుకలు జరుపుకున్నారు. తండేగు పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో పాటు యువతులు పెద్ద ఎత్తున బతుకమ్మను తయారు చేసి నెత్తిన పెట్టుకుని నిమజ్జనం చేశారు.

## బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న వొడితల ప్రణవ్

**ఇల్లందకుంట, ప్రభాత వార్త:**



తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా ఇల్లందకుంట మండలంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బతుకమ్మ సంబరాలలో ఆడబిడ్డలతో ఆడిపాడారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు విరాళాలను అందించిన ఎంపిపి పావని వెంకటేష్

**ఇల్లందకుంట, ప్రభాత వార్త:**



ఇల్లందకుంట మండలంలో గల ఎనిమిది దుర్గామాత విగ్రహాలకు ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ ఒక్కొక్క విగ్రహానికి 5000 రూపాయల చొప్పున విరాళంగా అందించారు. దుర్గామాత ఆశీస్సులతో మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూర్చోవాలని దుర్గామాతను కోరుకున్నారు.

## జానమ్మ మృతిపట్ల నివాళులర్పించిన పెద్దికృష్ణమూర్తి

**దేవరుప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**
మండలంలోని కడవెండి గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిశ్రీను తల్లి జానమ్మ మృతిచెందగా ఆమె భౌతికకాయాన్ని మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థికసాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ద్యావర అనిల్, రెడ్డిరాజుల రమేష్, గనుపాక ప్రదీప్, మాచర్లసురేష్, కడవెండి గ్రామపార్టీ అధ్యక్షులు చెన్నూరి రాంబాబు, మాసంపల్లి మహేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు

**జఫర్‌గడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగను రంగురంగులు గల తీరొక్క పూలతో పచ్చని అలుకుల మధ్య పువ్వులతో బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో గల చెరువులు పసుపుకుంకుమలతో కొలిచే గౌరమ్మ బతుకమ్మ పండుగ అని ఆడపడుచు సంతోషాలతో గ్రామాలలో ఆట పాటలతో డీజే పాటలు కోలాటాలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు అన్ని గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తరిగొప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**
తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తరిగొప్పుల మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం మిన్నంటాయి. మహిళలు తంగేడు, గునుగు, బంతి వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారుచేశారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని హనుమాన్‌దేవాలయం, పోచమ్మ దేవాలయం, మార్కండేయ దేవాలయం ప్రధాన కూడలిలో బతుకమ్మలను పెట్టి ఆడబిడ్డల ఆటపాటలతో ఉయ్యాల డీజే పాటలతో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం స్థానిక పెద్దచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని చెరువులు, కుంటల వద్ద గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో లైట్లను ఏర్పాటు చేశారు.

## బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

**జఫర్‌గడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ఉద్యోగ కార్మికుల అసంఘటిత రంగ కార్మికుల ప్రస్తావనే లేకపోవడం సిగ్గుచేటని, బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరని, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బీఆర్ఎస్‌కు ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతుందన్నారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి ఇంటికో ఉద్యోగం డబుల్ బెడ్‌రూం స్కీం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకెక్కాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికవర్గం బీఆర్ఎస్‌ను బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాట సుధాకర్, ఇల్లందుల భారతలక్ష్మీ, కాట కవిత, ఆకోజు లక్ష్మణచారి, రజిత, శోభ, రాజమ్మ పాల్గొన్నారు.

## మహా గౌరీ అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

**మల్యాల, ప్రభాత వార్త:**



దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దుర్గామాతను దర్శించుకున్నారు. కాగా ఆదివారం 8వ రోజు దుర్గామాత శ్రీ మహా గౌరీ మాత అవతారంలో దర్శనమిచ్చారు. తొమ్మిదో రోజు సోమవారం దేవీ నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో షమీ పూజ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పలు చోట్ల నెలకొల్పిన దుర్గామాత మండపాల వద్ద మహిళలు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఇల్లందకుంట, ప్రభాత వార్త:**
ఇల్లందకుంట మండలంలోని గ్రామ గ్రామాన తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ అయిన సద్దుల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతిని దైవంగా పూజించే పండుగ తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగను తీరొక్క పూలతో గౌరమ్మ తల్లికి పూజలు చేసి ఆదివారం చివరి రోజు సద్దుల బతుకమ్మ ను సంతోషంగా జరుపుకున్నారు.



# కోరుట్లలో బతుకమ్మ పూల జాతర





- ఘనంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు
- సాంప్రదాయ దుస్తువులతో మహిళలు, యువతులు

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున ప్రారంభమైన బతుకమ్మ సంబురాలు ఆదివారంతో ముగిసింది. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతికి చిహ్నంగా ఈ బతుకమ్మ పండుగ నిలుస్తుంది. మహిళలు ఈ పండుగను తొమ్మిది రోజుల పాటూ బతుకమ్మను తొమ్మిది రూపాల్లో అందంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచి, ఆనందంగా గడిపారు. ప్రతి పండుగకు పూలతో అలంకరించి ఉత్సవాలు జరుపుకుంటే కేవలం బతుకమ్మకు పూలనే అమ్మవారిగా కొలిచి ఉత్సవాలు జరుపుకుంటారు. పట్టణంలోని పలు రకాల పూలతో గోపురం ఆకారంలో గౌరమ్మ రూపాన్ని తయారుచేసి ప్రకృతిని పూజించడమే బతుకమ్మ పండుగని భావించిన మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మతో వెళ్ళిరావమ్మా.. మళ్లీ రావమ్మా అంటూ... వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు బతుకమ్మలను పలు కూడళ్ల వద్దకు తీసుకువచ్చి రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం మహిళలంతా సామూహికంగా బతుకమ్మలను తలపై పెట్టుకొని వినాయక సాగర్ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ పిల్లపాపలను, కుటుంబాలను సల్లంగా చూడుతల్లి అంటూ మళ్లీ యేడు.. తిరిగి రావమ్మా అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ
# ప్రభుత్వం వెంటనే తెరిపించాలి



- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేటలో షుగర్ ఫ్యాక్టరీని టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే తెరిపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఎమె ్మల్యే స్వగ్రామమైన మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామం నుండి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు చెరుకు రైతులు, కార్మికులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు పాదయాత్ర నిర్వహించి ఫ్యాక్టరీ గేటు ముందర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయాధారిత పరిశ్రమైనచక్కెర ఫ్యాక్టరీ మూసివేయడమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఆధికారంలోకి రావడం రైతులకు శాపంగా మారిందని నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందేనని ముఖ్యంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపిస్తానని వాగ్దానం ఇచ్చి రైతులను, కార్మికులను, రైతు కూలీలను నమ్మించి గెలిచిన తర్వాత ఏమి చేశాడు అనేది అందరికి విదితమే తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యేకు కమీషన్ల, కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల ప్రచారంలో మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. గతంలో ఇక్కడి నుండి ఎంపిగా ప్రాతినిథ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపి ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారానే విషయంను ఎమ్మెల్యే మరువవద్దని రాబోయే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కల్వకుంట్లకు చెరుకు రైతులు రాజకీయ సమాధి చేయడం తథ్యమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబోళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాని రైతుల నిరసన సెగ భయంతో బాండ్ పేపర్ అర్వింద్ అధనపు భద్రత లేకుండా వీధుల్లో గాని స్వంత పార్లమెంట్ నియోజకవర్గంలోకూడా తిరగని దుస్థితి తెచ్చుకున్నాడాని తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని భవిష్యత్‌లో రైతులకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని , హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంకు వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అన్న విషయాలను గుర్తుకు చేశారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరణ తప్పకుండా జరుగుతుందని చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని హామీ ఇచ్చారు. అటు దేశంలో ఇటు రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ అసమర్థత పాలన వలన ఒకవైపు మతన్మోదం, మరోవైపు శాంతిభద్రతలకు భంగంతో అభివృద్ధి లేని సమాజం తయారవుతుందని వీటికి విరుగుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడమేనని తెలిపారు. కాంగ్రెస్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తే వర్తమాన, భవిష్యత్ తరాలకు బంగారు బాట కనబడుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వరంగల్ డిక్లరేషన్‌లో స్వయంగా కాంగ్రెస్ ఆగ్రనేత రాహుల్ గాంధీ పసుపు మద్దతు ధర క్వింటాల్‌కు రూ.12వేల నుండి రూ.15వేల వరకు చెల్లిస్తామని ప్రకటించినట్లు తెలిపారు. కాబట్టి టిఆర్ఎస్, బిజెపి నాయకులు చెప్పే కళ్ళబొల్లి మాటలను ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్‌కే పట్టం కట్టాలని కోరారు. ధర ్మపురి అర్వింద్ పుణ్యాన కోరుట్ల నియోజకవర్గంలో పసుపు పండించే ప్రతి రైతు కనీసం ఏడు నుండి తొమ్మిది లక్షల రూ.లు నష్టపోయారాని ముందు అర్వింద్ కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు రూ.9లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చెరుకు రైతులకు కూడా నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అబేదా బేగం, ఎలాల జలపతిరెడ్డి, సాయికుమార్, పుంద్ర శ్రీనివాస్, ఏలేటి మహిపాల్‌రెడ్డి, నలబాపురెడ్డి, ఎంపిపి మల్లయ్య, సురేంధర్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు

- కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ కుంగిపోవటానికి భాద్యత ముఖ్యమంత్రి వహించాలి
- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్




**మంథని - ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల సోమ్ము లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును లోప భూయిష్టంగా నాణ్యతలోపంతో నిరి ్మంచటంతో మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీ వంతెన కుంగిపోయి ప్రమాదకం పరిస్థితిలో ఉందని దీనికి పూర్తిగా నైతిక భాద్యత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ వహించాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం మంథనిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మిబారేజీ వంతెన శనివారం రాత్ర కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందని బ్యారేజీలోని బి బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన ఒక అడుగు మేరకు కుంగిపోయిందని ఆయన తెలిపారు. లక్షల కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన కాళేశ ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టంగా నాణ్యతలేమితో నిర్మాణం చేశారని ఈ విషయంపైన ముఖ్యమంత్రి భాద్యత వహించాలన్నారు. గొప్పలకోసం తక్కువ సమయంలో నాణ్యత లేకుండా ప్రాజెక్టును నిర్మాణం చేశారని కుంగిపోయిన బ్యారేజీగురించి ముఖ్యమంత్రి ఏం సమాదానం చెపుతారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సోమ్మును నీళ్లలో పారబోసారని ప్రాజెక్టు డిజైన్‌లో నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు చేసిన తప్పిదాన్ని ఇరిగేషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరితో పాటు ముఖ్యమంత్రి కెసిఆర్ భాద్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నాణ్యతపైన తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టు రిడిజైనింగ్ సరికాదని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, మంథని ఎంపిపి కొండ శంకర్, మండలపార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్‌జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగారావు, ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల బిజెపి అభ్యర్థిగా
# రాణి రుద్రమ

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** సిరిసిల్ల బిజెపి అభ్యర్థిగా రాణి రుద్రమను ప్రకటించారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజకవర్గ బిజెపి ఇంచార్జిగా రాణి రుద్రమ వ్యవహరిస్తున్నారు. బిజెపి అభర్థుల తొలి జాబితాలో సిరిసిల్ల బిజెపి నియోజకవర్గ అభ్యర్థిగా రాణి రుద్రమ రెడ్డిని ప్రకటించారు. ఇప్పటి వరకు సిరిసిల్ల టికెట్‌ను ఆశిస్తున్న లగిశెట్టి శ్రీనివాస్, రెడ్డబోయిన గోపిలకు నిరాశే ఎదురైంది. రాణి రుద్రమ గతంలో యువ తెలంగాణ పార్టీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి పోటీ చేశారు. అంతకుముందు టివి9 తదితర చానెల్లలో టాప్ యాంకర్‌గా పని చేశారు.



బిజెపిలో చేరిన తరువాత సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జిగా గత కొన్ని మాసాలుగా నియోజకవర్గ పరిధిలో ఆమె పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మొదటిసారిగా ఒక మహిళ శాసనసభ అభ్యర్థిగా బరిలోకి దిగనుంది. సిరిసిల్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి కెటిఆర్ పోటీలో ఉండగా కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి కెకె మహేందర్ రెడ్డికే టికెటు దక్కే అవకాశం ఉండడంతో పోటీ రసవత్తరంగా సాగనుంది.

## రాజన్న ఆలయంలోని
# అమ్మవారిని దర్శించుకొని చల్మెడ



**వేములవాడ, ప్రభాతవార్త:** శ్రీదేవి నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా గౌరీ అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు దర్శించుకొని అమ్మవారితోపాటు శ్రీ రాజరాజేశ్వరీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో విరాజిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, కొండ కనకయ్య, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు గన్నమనేని రామారావు, తీగల వెంకటేశ్వర రావు, ముద్రకోల వెంకన్న తదితరులున్నారు.

# విద్యారణ్యపురి రోడ్ నెంబర్-2లో మిన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక బతుకమ్మ పండుగ, విద్యారణ్యపురి రోడ్ నెంబర్-2లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మిన్నంటేలా ఘనంగా నిర్వహించారు. ప్రకృతిలో సహజంగా దొరికే తీరొక్క పువ్వులను పేర్చి బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ మ్యాట్, సెంట్రల్ లైటింగ్ వెలుగులు, డీజే సౌండ్స్ పాటలపై ఆడపడుచులు సాయంత్రం 6:30 నుండి రాత్రి 12 గంటల వరకు నృత్యాలు చేస్తూ, దాండియా స్టెప్పులతో ఆడుతూ పాడుతూ మురిసిపోయారు. ఈ వేడుకలకు 2వ డివిజన్ కార్పొరేటర్ కాసెట్టి లావణ్య శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రకృతి మాతను పవిత్రంగా ఆరాధించే ఆచారం ప్రపంచంలో ఎక్కడా లేదని, పువ్వులను సైతం పూజించే సాంప్రదాయం కేవలం తెలంగాణ ఆడపడుచులకే సొంతం అన్నారు.



# కరీంనగర్ వార్త

## బస్సులు పెట్టి చూపించారు, ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారు?

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అప్పుడు ఎన్నికల ముందు బస్సులు పెట్టి చూపించిన ప్రభుత్వం ఇప్పుడు మేమే వెళ్తామన్నా ఎందుకు వద్దంటోందని అంబటి జోజిరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు వెళ్లినప్పుడు పోలీసులు అడ్డుకోవడం విచిత్రంగా ఉందన్నారు. బ్యారేజ్ డ్యామేజ్ అయిందని మీడియా ద్వారా తెలుసుకుని చూసేందుకు వస్తే కావాలని ప్రభుత్వం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రెండేళ్ల క్రితం వచ్చిన వరదల్లో కన్నెపల్లి పంప్ హౌజ్ మొత్తం మునిగిపోయినప్పుడు కూడా ఇదే పద్ధతిలో వ్యవహరించారని, ఇప్పుడు అదే విధానంతో ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే బ్యారేజ్ నిర్మాణంలో జరిగిన డొల్లతనం బయటపడవద్దని కుట్ర చేస్తుందని అంబటి జోజిరెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై బీజేపీ, సీబీఐ దర్యాప్తు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వంపై ఎప్పుడూ ఆరోపణలు చేస్తున్న బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నందున ఇప్పుడైనా దర్యాప్తు చేపట్టాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించామని చెప్పుకున్న తెలంగాణ ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజ్ ఎందుకు కుంగిపోయిందో చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. నాణ్యత ప్రమాణాలను పట్టించుకోకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవాలన్నారు. ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నీటిని ఖాళీ చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు.

## ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో వీడ్కోలు

- తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల పేర్పతో బతుకమ్మ ఆటలు

**చిగురుమామిడి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత ఇష్టంగా, వైభవంగా జరుపుకునే ప్రియమైన పండుగ బతుకమ్మ. చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాల్లో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లైటింగ్‌తో బాటు డీజే పాటలు కూడా ఏర్పాటు చేయడంలో సఫలీకృతులయ్యారు. పండుగ ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తొమ్మిది పేర్పతో ప్రత్యేక పూజలందుకొని సద్దుల బతుకమ్మతో ముగింపు పలికి ఆదివారం రోజున చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు. పూల పండుగ పేరుతో పిలుచుకొనే ఈ సద్దుల బతుకమ్మ రోజున గునుగు, తంగేడు, పట్టుకుచ్చు తీరొక్క పూలతో అందంగా పేర్చుకొని గౌరమ్మను అలంకరించి ఆడి పాడి చెరువుల వద్ద సాయంత్రం సమయం నుండి రాత్రి వరకు బతుకమ్మ సందడి వాతావరణం నెలకొంది.



## అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు అధిక సీట్లు కేటాయించాలి

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు అధిక సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఆదివారం కరీంనగర్‌లోని శ్రీనివాస్ హోటల్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ అధ్యక్షతన బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తలతో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో అన్ని పార్టీలు జనాభా ప్రాతిపదికన 60 సీట్లు, ముఖ్యమంత్రి పదవి కేటాయించిన పార్టీకే మా బీసీ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. జనాభా ప్రకారం బీసీలకు అధిక సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. దేశంలో బీసీ జనగణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళల కోటా స్పష్టంగా తెలుపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పర్శరామ్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాజె రమేష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి



శ్రీధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాజె రమేష్, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ఆనంద్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన కిరణ్, కాయితోజు బ్రహ్మచారి, జిల్లా కార్యదర్శి రాంమూర్తి గౌడ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జి.పి.స్వామి, పట్టణ అధ్యక్షుడు కాస రాజు, బోయిని ప్రశాంత్, కలర్ సత్తన్న, గూడూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ క్యాండెట్లకు ఉచిత కంటి పరీక్షలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శాతవాహనా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో హాజరైన క్యాండెట్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో హాజరైన తెలంగాణ వివిధ జిల్లాలకు చెందిన ఎన్‌సీసీ కెడెట్ల కంటి పరీక్షలు నిర్వహించి శిబిరంలో భాగంగా శని, ఆదివారములు రెండు రోజులు ఎన్‌సీసీ కెడెట్లు దాదాపుగా 495 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న కెడెట్లకు ప్రాథమిక దశలోనే గుర్తించుటకు ఈ పరీక్షలు ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమంలో శాతవాహనా లయన్స్ క్లబ్ బాధ్యులు మధుసూధన్ రెడ్డి, ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ డెనియల్, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, కెప్టెన్ రేల్ల సందీప్, కంటి వైద్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా బండిని ప్రకటించడం పట్ల హర్షం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం సెంట్రల్ జోన్ కరీంనగర్‌లో భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి గాను ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పేరుని ప్రకటించడం జరిగిందని, నవంబర్ 3 నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుకానుందని, బండి సంజయ్ మంచికి మారు పేరు అని, బడుగు బలహీన వర్గాల గొంతుక, కరీంనగర్ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు, అహర్నిశలు పార్టీ కోసం, ప్రజల కోసం, పరితపించే వ్యక్తి బండి సంజయ్ అని, వారి పేరుని ప్రకటించిన శుభ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సెంట్రల్ జోన్ కమిటీ ప్లాన టవర్ సర్కిల్ ఏరియాలో మిఠాయిలు పంచుతూ, బాణాసంచా పేలుస్తూ, జోన్ కార్యకర్తలు సంబరాల్ని చేసుకోవడం జరిగింది. నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ సంజయ్ గెలుపుకు ప్రతి ఒక కార్యకర్త కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ అధ్యక్షులు, కార్పొరేటర్ డి.అను కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కన్నె కృష్ణ, జోన్ ఇంచార్జ్ జానపద స్వామి, ప్రధాన కార్యదర్శి తనకు సాయి కృష్ణ వరాల జ్యోతి, సర్దార్ బల్వీర్ సింగ్, ఉపాధ్యక్షులు దేవి శెట్టి నవీన్, ఎన్.శ్రీనివాస్, లడ్డు, ముందడ అశోక్, శశి, రాజకుమార్, రాకేష్, బొల్ల శ్రీరాములు, జోన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1984-85 విద్యా సంవత్సరం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు చెందిన 1984-85 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాని అక్షయ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల తరావ్త పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడం మించిన ఆనందం ఇంకొకటి లేదని, స్కూల్‌లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటే ఆ మధుర అనుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందబాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులు అన్నారు. ఆనాటి ఉపాధ్యాయులైన బీఎస్ఆర్, ఈనాటి బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్, స్వామిలను ఘనంగా సన్మానించి వారి యొక్క కృతజ్ఞతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.స్వాతి, ఎం.కిరణ్, ఎన్.శ్రీను, దీపక్ పాండే, రామ్మోహన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన మనితేజ్-అభినందించిన గ్రామస్తులు

**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నగునూరి మనితేజ్ అనే యువకుడు ఆర్మీ రిక్రూమెంట్‌లో ఇటీవల ఎంపికయ్యాడు. ఆదివారం ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన మనితేజ్‌ను యువకులు, గ్రామస్తులు సన్మానం చేపట్టి అభినందించారు. లక్ష్మీపూర్ గ్రామ నుండి మొట్టమొదటిసారిగా ఆర్మీ ఉద్యోగానికి మనితేజ్ ఎంపికయ్యాడని, యువత మనితేజను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాల్వ శ్రీనివాస్‌యాదవ్, జంగం అజయ్, సంపత్ పాల్గొన్నారు.



# హుజురాబాద్ త్రిముఖ పోరులో..





## 45 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రను.. ప్రణవ్ తిరగరాసేనా..?

## ఈ ముగ్గురు సంపన్నుల మధ్య.. మరో మారు సతమతం కానున్న జనం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయాలు అంత ఆశామాషి కాదు.. 1972 మొదలుకుని, 2023 అక్టోబర్ వరకు రాజకీయ పరిశీలకుల అంచనాలకు చిక్కక నియోజకవర్గ ప్రజల నాడి ఎప్పుడు కొత్తదానాన్నే కోరుకుంటూ ఉంటుంది.. ఇక్కడ ప్రత్యేక్ష వర్గపోరాటం ఉండదు.. కత్తులు, ఖడ్గాలు అంతకు కంటికి కనిపించవు.. బాంబుల సంస్కృతి అంతకన్న లేదు.. ఇక్కడ మాత్రం 45ఏండ్లుగా జరుగుతున్నది. అనుబాంబుల కంటే శక్తివంతమైన రాజకీయ పాచికలు.. ఆ పార్టీల నేతలు ద్విముఖ పోటి ఉన్న.. త్రిముఖ పోటీ ఉన్న, బహుముఖ పోటి ఉన్న అంత కనుచూపులతోనే రాజకీయాలు పావులు కదుపుతూ ఉంటాయి.

ఈ నియోజకవర్గంలో 1999 ముందు ఇక్కడ రాజకీయ విలువలు కల్గిన అతిరథ మహారథులు పి నర్సింగరావు, గర్రెపెల్లి రాములు, పొల్సాని నర్సింగరావు, ఓడితల రాజేశ్వర్‌రావు (సింగాపూర్), దుగ్గిరాల వెంకట్ రావు, కొత్త రాజిరెడ్డి, కేతిరి సాయిరెడ్డి, ఇనుగాల పెద్దిరెడ్డి, హుజురాబాద్ సామ్రాజ్యాన్ని చక్రం తిప్పినవారే.. ఆ చక్రం ప్రజలకు కనిపించదు. ఈ ప్రాంతానికి అభివృద్ధి కనుచూపు మేరలోనే అంతంత మాత్రంగానే కనిపిస్తుంది. రేపు జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ అసెంబ్లీ స్థానం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్, అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ఓడితల ప్రణవ్‌బాబు ముగ్గురు త్రిముఖ పోటీకి కాలు దువ్వుతుండగా, మరో వారం రోజుల్లో బిఎస్పి, టిడిపి-జనసేన, వామపక్ష పార్టీలు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు రాజకీయ రణరంగంలో అడుగు పెట్టడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ హుజురాబాద్ నియోజకవర్గంలో ఆదివారం వరకు మూడు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు పాడి కౌశిక్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఓడితల ప్రణవ్‌బాబులను ఆయా రాజకీయ పార్టీలు అధికారికంగా ప్రకటించడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల కంటే ఈ ముగ్గురు నేతల త్రిముఖ పోటిపై సర్వత్ర చర్చ జరుగుతుంది. దీనికి తోడు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, తెలుగు రాష్ట్రాలలో ఇక్కడ తెలుగు భాషే మాట్లాడుతాం.. అక్కడ తెలుగు భాషే మాట్లాడుతాం అన్న విధంగా ఈటల రాజేందర్ రాజకీయ గురువైన గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావుపై, సొంత నియోజకవర్గం హుజురాబాద్‌లో పోటికి బిజెపి అధిష్టానం పచ్చజెండా ఊపడంతో ఈటల రాజేందర్‌పై అన్ని రాజకీయ పార్టీల ప్రథమ, ద్వితీయ, తృతీయ సామాన్య, కార్యకర్తలు సైతం ఈటల రాజేందర్ గూర్చి చర్చోపచర్చలు జరుగుతున్నాయి. 2004 నుండి ఈటల రాజేందర్‌ను అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరు సార్లు కంటికి రెప్పలా కాపాడుకుని గెలిపించారు. ఏడవసారి జరిగిన ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వ బలాన్ని తెంచుకుని, బిజెపి అభ్యర్థిగా గెలుపొందారు. ఆ గెలుపు బలం ఈటల రాజేందర్ సొంత బలమేనని, అప్పటి సానుభూతి అప్పుడు ఆయనను గెలిపించిందని రాజకీయ విశ్లేషకులు బాహటంగా వాపోతున్నారు. ఇప్పుడు ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటి చేయడం వల్ల ఈటల రాజేందర్‌కు మేలు జరుగుతుందా..? పాడి కౌశిక్‌రెడ్డికి మేలు జరుగుతుందా..? ఓడితల ప్రణవ్‌బాబుకు మేలు జరుగుతుందా..? మరి ఏ ఇద్దరికి కీడు జరగునుందో.. అన్న అంశంపై నియోజకవర్గంలో తర్జనలు, భర్జనలు జరుగుతన్నాయి. ఈ త్రిముఖ పోటీలో చిన్న వయస్సుడైన ప్రణవ్‌బాబు 45సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొంది అధికారంలో లేకుండా పోయారు. ఈ 45సంవత్సరాల లోటును గ్రామాలలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీని కలవరిస్తున్న తీరును ప్రణవ్‌బాబు ఎంత మేరకు క్యాచ్ చేసుకోగలుగుతాడో.. అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయాలలో ప్రణవ్‌బాబుకు ప్రజలతో ప్రత్యేక్షంగా అంత అనుభవం లేకున్న. తన అన్నకు హుస్నాబాద్ నియోజకవర్గంలో రెండు సార్లు పరోక్షంగా చక్రం తింపి విజయం సాదించిపెట్టిన అనుభవం ఉంది. ఉన్నత విద్యావంతుడైన ప్రణవ్‌బాబు ఓడితల రాజేశ్వర్‌రావు పేరు నిలపడానికి నియోజకవర్గ ప్రజలను చేరవవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. రేపు రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని, మూడోసారి సిఎం కేసిఆర్ హైట్రిక్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారని, ఇక్కడ హుజురాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధికి మార్గం సుగమనం అవుతుందని, మరికొన్ని వర్గాలు బాహటంగా తెల్చి చెబుతున్నారు. దీనికి తోడు అభ్యర్థి కౌశిక్‌రెడ్డి తన వ్యక్తిత్వ ప్రవర్తన పూర్తి స్థాయిలో మార్చుకుని, గ్రామాలలో ప్రజలకు బంగారంలో పొదిగిన ఉంగరం రౌతులాగా, నా చర్మంతో మీకు చెప్పులు కుట్టిస్తా.. మీ కాలుకు ముళ్ల ఇరుగుతే పంటితో తీస్తా... ఒక్కసారి ఆశీర్వదించండి అంటూ ప్రజల్లో మమేకమై పోతున్నాడు. ఇప్పటికే నియోజకవర్గం ఒక రౌండ్ పూర్తి చేసి, రెండో రౌండుకు శ్రీకారం చూడుతున్నాడు. సద్దుల బతుకమ్మకు ముందు హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులకు భిన్నంగా ఈటల రాజేందర్ హుజురాబాద్‌లోనే పోటి చేస్తే ఆయనకు తిరుగుండదని, ఆయనకు ఇక్కడైతేనే బాగుటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ ప్రజల మధ్యన 20సంవత్సరాలు కొట్టిన పిండి అయిన ఎన్నికల వచ్చిన ప్రతిసారి తొలి కాన్పులానే భావించవల్సి ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నారు. ఈటల రాజేందర్ గజ్వేల్‌లో పోటిచేస్తే ఇక్కడ పరిస్థితులు మరో రకంగా మారిపోతాయని మరికొన్ని వర్గాలు వాపోతున్నారు. ఇక్కడో కాలు.. అక్కడో కాలు వేస్తే పరిస్థితులు అనుకూలిస్తాయా... ఆగం చేస్తాయా.. పునరాలోచన చేయవల్సిన అవసరం ఉందంటున్నారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ముగ్గురు సంపున్నులే కావడంతో రాజకీయ ప్రచారాలకు ఏం మాత్రం వెనుకడుగు అనేది ఉండదని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఈ ముగ్గురు బలవంతులైన నేతల మధ్య ఈ ప్రాంత జనం ఎవరిని ఎంచుకోవాలో.. ఎవరు అందుబాటులో ఉంటారో.. ఎవరు ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారో.. ఎవరు ప్రజలను కన్నబిడ్డలెక్క చూస్తారో.. ఈ ముగ్గురు సంపన్నుల మధ్య ఈ నియోజకవర్గ ప్రజలు సతమతమవుతున్నారు.

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన జమ్మికుంట..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంటలో బతుకమ్మ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మలతో మొదలైన సందడి సద్దు బతుకమ్మ వేడుకలతో ముగిశాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పురవీధులు పూలవనంగా మారాయి. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడి పాటలు పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ స్నేహ బంధం, అప్యాయతలు, భక్తి భావం, చరిత్ర పురాణాలు మేలవించాయి. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్మన్ దంపతులు తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం దంపతులు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ దంపతులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ పరిధిలోని ఆడపడుచులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరిమిట్లు కొలిపాయి. రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు బతుకమ్మ నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలకు స్వాగతం పలికారు. జమ్మికుంటలో సద్దుల బతుకమ్మ వేడుకలకు జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా చర్యలు చేపట్టారు. పట్టణంలోని అన్ని కూడళ్ళలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తి తిరుగుతూ పటిష్టమైన చర్యలు చేపట్టారు.



# హుజూరాబాద్ వార్త



## వీణవంక మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు..



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను డప్పుచప్పుళ్ళతో ఆయా గ్రామాల్లో ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రతి ఆడపడుచు వద్దకు వెళ్ళి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆటపాటలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటటు పాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న మహిళల్లో ఉత్సహాన్ని కల్పించారు. మహిళలు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ జయంతి సందర్భంగా మడిపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ దసరా పండుగ సందర్భంగా సుమారు రూ. 10వేలు గల దుస్తులను కారోబార్ ముత్యాల పరశురాములు, అంబాల సదానందం, జన్నే సతీష్, మ్యాకమల్ల రాము, గంగారపు రవి, జానపట్ల మోహన్, గంగారపు అలీమా, అప్పాల ప్రవీణ్ లకు దుస్తులను అందజేసి టర్కీ టవల్స్ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కృషి చేసిన కార్మికులకు సలాం అని అన్నారు. ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, నిరుపేద బిడ్డలకు నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం మౌళిక సదుపాయాలు కల్పిస్తే వారి జీవితాలలో వెలుగులు నిండుతాయని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఎంపిటిసి నేరెళ్ళ వసంత, బిఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్ రెడ్డి సైనిక దళం వ్యవస్థాపక అధ్యక్షులు బండి నాగరాజ్ యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి. రహీమాన్, బిఎస్పి నాయకులు గంగారపు మహేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ సద్దుల బతుకమ్మ పండుగను మండలంలోని మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూలతో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి లక్ష్మీ దేవీ, గౌరమ్మను పూజించి ఆడి పాడారు. మహిళలు, చిన్నారులు డీజే పాటలతో కోలాటాలతో బతుకమ్మ... బతుకమ్మ... ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. బతుకమ్మలను నెత్తిన ఎత్తుకున్న చిన్నారులన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెద్ద చెరువులో వెళ్లిరా బతుకమ్మ తల్లి అంటూ బతుకమ్మలను నిమజ్జనం చేసిన మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. మున్సిపల్ అధికారులు స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం ఏర్పాట్లు చేశారు.

# మీ ఇంటి బిడ్డగా మక్కాన్‌సింగ్‌ను ఆశీర్వదించండి

**- మహిళలతో బతుకమ్మ ఆడుతూ కోరిన మనాలీ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



మీ ఇంటి బిడ్డగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. ప్రజా దీవెన యాత్రలో భాగంగా మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ అంతర్గాం మండలంలోని మద్దిర్యాల గ్రామంలో దొరిశెట్టి శ్యాం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. నవంబర్ 30న జరుగబోయే ఎన్నికలలో రామగుండం ఎమ్మెల్యేగా రాజ్‌ఠాకూర్‌ను భారీ గెలిపించాలని కోరారు. బతుకమ్మ ఆట పాటలో మహిళలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పని చేస్తున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజా సేవకై పరితపిస్తున్నారని, ప్రజల కోసమే ఆయన ప్రజా క్షేత్రంలో తిరుగాడుతున్నాడని, రామగుండం నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో వెలుగులు నిండాలంటే నవంబర్ 30న జరిగే ఎన్నికలలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను భారీ మెజారిటీతో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని చేతులు జోడించి కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యూత్, మహిళా, బిసి, ఎస్సీ సెల్ నాయకులు తదితరులున్నారు.

# దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మక్కాన్‌సింగ్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 కృషి భవన్‌లో శ్రీ దుర్గాదేవి ఆలయంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక పూజలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజ్‌ఠాకూర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గామాత ఆశీర్వాదంతో సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, సొప్పదండి దుర్గాప్రసాద్, తిరుపతి రెడ్డి, అనుమ రాములు, హరిహర నాయక్, కార్మికులు తదితరులున్నారు.

# 19వ రోజు టిఎల్‌పి అభ్యర్థి ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ 19వ రోజు ఆదివారం తన ప్రచారాన్ని కొనసాగించాడు. ఈ మేరకు ఇందిరానగర్ చౌరస్తా, ఇందిరానగర్, సంజయ్ గాంధీ నగర్, శాంతి నగర్, లూథర్ నగర్ ఏరియాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రామగుండంలో గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, కన్నం భాను చందర్, చెరుకు పైడి, అఖిల్ వర్మ, జక్కం కవిత, పొన్నం రజిత, శలిగంటి ఓదెలు, ఉప్పులేటి హనుమంతు, మంద రాజమౌళి, కటకం కుమారస్వామి, క్రాంతి, శ్రీకాంత్, నూనె కనకలక్ష్మి, పెండ్లి కుమారి, అరకోటి పద్మ, ఎరుకల లక్ష్మి తదితరులున్నారు.

## వృద్ధాశ్రమంకు వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని శ్రీ వాసవి మాత దుర్గా నవరాత్రుత్సవాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధి వద్ద ఈశ్వర కృప వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వేద ఆశీర్వాదంతోపాటు ధరణి రియల్ ఎస్టేట్ వారి సహకారంతో వాషింగ్ మిషన్, శివ సత్యవతి దంపతుల సహకారంతో వాటర్ ప్యూరి ఫైయర్, మాధవి రాజశేఖర్ చిన్నపుత్రుడు వెంకటేష్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు, మహిళలకు చీరలను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ధరణి రియల్ ఎస్టేట్ ఎ.కృష్ణ, జి.వెంకటేశం, బి.అనిల్, ఆనంద్, కైలాసం, నాగలక్ష్మి, ఈశ్వర కృప డైరెక్టర్లు పిటి.స్వామి, గంట సత్తయ్య, మాధవ రెడ్డి, జూక సత్యనారాయణ, ఎ.రామచంద్ర రావు, లక్ష్మిరాజం క్లాత్ షోరూం కోటగిరి శ్రీనివాస రావు, పుష్పల గీతాదేవీ తదితరులున్నారు.

## ముత్తారం యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శిగా తిరుపతి



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శిగా మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అనవేన తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎఐసిసి కార్యదిర్శ, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆయనను నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. తనను యువజన కాంగ్రెస్ ప్రచార మండల కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్ తదితరులున్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



గోదావరిఖని, ప్రభాతవార్త.

దసరా పండుగ సందర్భంగా స్థానిక లక్ష్మీనగర్‌లోని వ్యాపారస్తులను, ప్రజలను కలిసి రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, నాయిని ఓదెలు, కుడుదల శివ, వెంకట రమణ, మాలెం మధు తదితరులున్నారు.

చొప్పదండి వార్త

# రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**గట్టుదుద్దెనపల్లి మాజీ ఎమ్మెల్యే**

**ఆరెపల్లి ప్రత్యేక పూజలు**

**మానకొండూర్, ప్రభాతవార్త :**
రాష్ట్ర అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని, నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని బీజేపీ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. మండలపరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలోని శ్రీప్రసన్నఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేపట్టి బీజేపీ ప్రచారాన్ని కొనసాగించారు. గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్, గన్నారం గ్రామాలలో బీజేపీ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు.



బీజేపీ పార్టీని ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీజేపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. శంషాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు కొయ్యడ నీలమ్మ బీజేపీ పార్టీలో ఆరెపల్లి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, లక్ష్మణాచారి, రాములు, వన్నారం ఉపసర్పంచ్ బుద్దుల తిరుపతి, మండల కార్యవర్గ సభ్యుడు కోల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రదీప్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీకాంత్, అనిల్, బూత్ అధ్యక్షుడు సాగర్, రాకేష్, సురేష్, సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్ కొంకటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మీ నారాయణ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కొంకటి లక్ష్మినారాయణ క్యాంప్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప సదావకాశాన్ని ఇచ్చారని, దానిని దళిత సమాజ చైతన్యం కోసం, వారి హక్కుల సాధన కోసం ఉపయోగిస్తానని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు కులపరమైన సమస్యతోపాటు సామాజిక పరమైన సమస్యల పరిష్కారంలో అండగా ఉంటానని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి



కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, వివిధ సంఘాల నాయకులు అడకపురం చంద్రమౌళి, ఇరుగురాల కృష్ణయ్య, ఆకునూరి బాలంకూస్ తదితరులున్నారు. అనంతరం ఇటీవల వాడక్టరేట్ పొందిన దుర్గం నర్సయ్య, బండారి కనకయ్యలను ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్‌లో చేరిన వివిధ గ్రామాల ప్రజలు, యువకులు

**- కండువా కప్పి ఆహ్వానించిన**

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
అంతర్గాం మండలంలోని ముర్మూర్, సోమన్‌పల్లి, విస్సంపేట, ఎక్లాస్‌పూర్ గ్రామాల నుంచి ప్రజలు, యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలతో పూర్తిగా మునిగి ప్రజా సంక్షేమ, నియోజక వర్గ అభివృద్ధిని మరిచాడని, డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పని చేస్తున్నాడని అన్నారు. కానీ తాను ఓడినప్పటికీ ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు. తనకు ఒకసారి అవకాశం కల్పించి,



గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, మాజీ సర్పంచ్‌లు గుంట బాపు, తమ్మనవేని కొమురయ్య, గుంట హన్మంతు, దారవేని సాయి కుమార్, బియ్యాల ప్రేం సాగర్, దారవేని రమేష్, హరీష్, కోటేష్, బోయిని రాకేష్, దారవేణి అజయ్, మధూకర్, కుమార్, బొద్దుల అజయ్, లగిశెట్టి రాకేష్, గోపు కొమురయ్య, గోపు అశోక్, చెరుకు తోట ప్రభాకర్, బరుపటి లక్ష్మణ్, గుమ్మడి పోచం తదితరులున్నారు.

# రామగుండం బిజెపి అభ్యర్థిగా కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
రామగుండం నియోజక వర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణిని ఆ పార్టీ ప్రకటించింది. మేడిపల్లి-లింగాపూర్ గ్రామానికి చెందిన



సంధ్యారాణి గత రెండు దశాబ్దాల కాలంగా రాజకీయాలలో వివిధ పదవీ బాధ్యతలు నిర్వహించారు. రాజకీయాలలో అనుభవం ఎమ్మెల్యేగా ఆసక్తి ఉన్న సంధ్యారాణి ఈ ఎన్నికలలో ఎలా అడుగులు వేస్తూ రాణిస్తారు అని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన సంధ్యారాణి ఆ పార్టీకి రాజీనామా చేసి, భాజాపాలో చేరడం, ఆమెను అభ్యర్థిగా ప్రకటించడం ఆమె అభిమానులలో మరింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను వివిధ రకాల పువ్వులతో అలంకరించి మహిళలు పోటీపడ్డారు. ఆయా గ్రామాలలో కూడలి వద్ద బతుకమ్మలను ఏర్పాటుచేసి ఆటపాటలతో నిర్వహించారు. మానకొండూర్ చెరువువద్దకు కరీంనగర్ నుండి మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాలతో వేడుకలను నిర్వహించారు. మానకొండూర్ చెరువుకట్ట వద్ద గ్రామసర్పంచ్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు పలు సౌకర్యాలను ఏర్పారించారు. బతుకమ్మ పండుగ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ననమానకొండూర్‌లో బీజేపీ సంబరాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ బీజేపీ అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్‌కు టికెట్ ఎంపిక పట్ల ఆదివారం మండల కేంద్రంలోని కరీంనగర్, వరంగల్ రహదారిపై బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మానకొండూర్ బీజేపీ అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులకు మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. ఆరెపల్లి మోహన్ గెలుపుకోసం కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అప్పని తిరుపతి, లక్ష్మణాచారి, రమేష్‌పటేల్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, క్రాంతి, కత్తి ప్రభాకర్, ఆసరి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో గతంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన మడ్డి వెంకటేష్ గౌడ్, కందుల యువసేన సభ్యులు గాజుల ప్రశాంత్, జగన్మోహన్ రెడ్డి, గుడా నితిన్ రెడ్డి, సునీల్ రెడ్డి, నేరెళ్ల అజయ్ గౌడ్, చల్లా సిద్ధార్థ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శంకర్, సాయి, చల్లా ప్రకాష్ రాజులు రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో నచ్చి చేరుతున్నారని, సంక్షేమంలో దేశానికి ఆదర్శం సిఎం కెసిఆర్ పాలన అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుర్ర నూకరాజు, గీట్ల శంకర్ రెడ్డి, మండ రమేష్ గౌడ్, దొమ్మేటి వాసు, దాసరి శ్రీనివాస్, ఆముల సరన్, కంది చంద్రయ్య తదితరులున్నారు.

# కన్నుల పండుగ బతుకమ్మ వేడుకలు



- తీరొక్క పూలతో బతుకమ్మలు
- కోలాటాలు, డీజేలతో మార్మోగిన మండలం
- వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి పడగల మానస, మండల ప్రజా ప్రతినిధులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:*

తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మండల ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వీధులు పూలవనంగా మారాయి. మహిళలు, చిన్నారులు, యువతులు, కొత్త బట్టలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. తంగేడు, గునుగు, బంతిపూలు, పట్టు కుచ్చులు వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలలో గౌరమ్మను ఉంచి తమ భక్తిని చాటారు. పూల పండుగ వేడుకల్లో మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ లను స్థానిక బతుకమ్మ తెప్పలు, చెరువులు, కుంటలలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికొకరు ఇచ్చుకొని వాయినాలు చేసుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మండల ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ స్వామి గుట్ట దగ్గర మిరుమిట్లు గొలిపిన విద్యుత్ కాంతులు

- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి పడగల మానస

సద్దుల బతుకమ్మ వేడుకల కోసం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ స్వామి గుట్ట దగ్గర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లతో లైటింగ్, డీజేలను సీరియర్ బల్బులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపిపి పడగల మానస పాల్గొని బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లతో లైటింగ్, డీజేలను సీరియల్ బల్బులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపిపి పడగల మానస పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. ఇక్కడ స్థానిక సర్పంచ్ అనిత, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఎంపిటిసి కోడి అంతయ్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ...** మండలంలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.

# మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

- వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

*వేములవాడ, ప్రభాతవార్త.*

మీ బిడ్డగా నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలంటూ వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రజలను కోరారు. వేములవాడ పట్టణం తిప్పాపురం రెడ్డి కాలనీ చర్చి దగ్గర ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నాలుగు సార్లు ఓడిన ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని, అధికార పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థిది ఈ ప్రాంతానికి కానీ, ఇక్కడి ప్రజలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తని, ఆయన ఇక్కడ నుంచి ఈ రోజు పోటీ చేస్తున్నాడని అన్నారు. అందుకు తగిన రీతిలో మీరు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్పొరేట్ వక్తులు ఈ రోజు వేములవాడలో పోటీ చేయాలని వస్తున్నారే తప్ప వారికి ఇక్కడి ప్రజలు కరోనా కష్ట కాలంలో ఉన్నప్పుడు వారికి ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ బిడ్డగా తనకు ఒక అవకాశం ఇచ్చి వేములవాడ నియోజక వర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం



కల్పించాలని కోరారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, లింగంపల్లి కిరణ్, ఎన్నారెడ్డి, బైరగోని చిరంజీవి, సూగురి సుధాకర్, గుర్రం తిరుపతి తదితరులున్నారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డిని పరామర్శించిన చల్మెడ

*వేములవాడ, ప్రభాతవార్త.*

రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజూలమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల మృతి చెందగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిలు మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామం వేల్పూర్‌కి వెళ్లి మంజూలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రశాంత్ రెడ్డిని పరామర్శించి, సానుభూతి తెలిపారు. వారి వెంట కథలాపూర్ మండల జడ్పిటిసి నాగం భూమయ్య, కథలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడిల గంగాప్రసాద్, మండల రైతు సమితి సభ్యులు బద్దం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద 2 లక్షల 50వేల రూపాయల పట్టివేత

- వాహనాల తనిఖీల్లో పట్టుకొని ఎన్నికల అధికారులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద 2లక్షల 50వేల రూపాయల నగుదును ఎన్నికల అధికారులు పట్టుకున్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా ఆదివారం రాత్రి 12గంటల తర్వాత పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సందర్భంలో హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు వస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి ఎలాంటి పత్రాలు లేకుండా రెండు లక్షల 50వేల రూపాచీ యలు తీసుకు వస్తుండగా, ఆడబ్బులను ఎన్నికల అధికారులు సీజ్ చేశారు.

# వేములవాడ వార్త

## పేద విద్యార్థినీ చదువు కోసం రూ.30వేల ఆర్థిక సహాయం

*వేములవాడ, ప్రభాతవార్త.*




వేములవాడ పట్టణంలోని కుమ్మరి వీధికి చెందిన గోగికర్ శివాజీ డీ ఫార్మసీ చదువు కోసం వేములవాడ లయన్స్ క్లబ్ సభ్యులు 30వేల రూపాయల నగదును అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మారం కుమార్ మాట్లాడుతూ వేములవాడ లయన్స్ క్లబ్ బీద విద్యార్థుల ఉన్నత చదువులకు లయన్స్ క్లబ్ సహకారంతో నగదును అందించేందుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా ఆదివారం గోగికర్ శివానీకి చదువుల నిమిత్తం 30వేల నగదును అందజేశామని అన్నారు. జిల్లా క్యాబినేట్ మెంబర్ గోగికర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో, సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మారం కుమార్, 320 జి జిల్లా క్యాబినేట్ మెంబర్ లయన్ గోగికర్ శ్రీనివాస్, లయన్ తీగల వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షుడు లయన్ వంగపల్లి ప్రశాంత్, లయన్ వరాల వెంకట కృష్ణ, శివానీ బంధువులు పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం

- రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
- ఒకరికి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*







తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమించింది. వివరాల్లోకి వెళ్తే... గజ్వేల్ నుంచి బతుకమ్మ పండుగ నిమిత్తం స్వగ్రామమైన సిరిసిల్లకు వస్తుండగా, మండలంలోని పద్మ నగర్ వద్ద డిసిఎం వ్యాన్ స్కూటీని ఢీకొట్టడంతో సిరిసిల్లకు చెందిన పిస్క అనిల్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి పీట్ల ఆంజనేయులుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 ద్వారా హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అతని పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాపుచేస్తున్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ బిజేపీ అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య

మోత్కూరు, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం బిజేపీ అభ్యర్థిగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం విడుదల చేసిన తొలి అభ్యర్థుల జాబితాలో పేర్కొంది. దీంతో బిజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కడియం రామచంద్రయ్యను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి ప్రతినిధి గౌరి శ్రీనివాస్, కో.కన్వీనర్ కురాకుల వెంకన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు పోచం సోమయ్య, రామ్, రూరల్ అధ్యక్షుడు దిటి సందీప్, ప్రధాన కార్యదర్శి మహేష్, రూరల్ ఉపాధ్యక్షుడు గుదే మధుసూదన్, మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ర్రాష సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడిగా బి. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న ఈ నియామకం పత్రాన్ని బి. వెంకటేశ్వర్లుకు ఆదివారం అందజేశారు. సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమ నేత అని తెలంగాణ వెంకన్న పేర్కొనడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కారుల హక్కులు ఆకాంక్షలు సంక్షేమ కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులుగా నియమించిన సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్నలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సదులబతుకమ్మ సంబురాలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణాల నుండి పల్లెటూర్లకు ఉదయాన్నే చేరకున్న మహిళలు మరియు గ్రామంలో ఉన్న మహిళలు చేల్లలో దొరికే ముత్యాలపువ్వు, గునుగుపువ్వు, బంతిపువ్వు, చామంతపువ్వు, తంగేడుపువ్వులతో సద్దుల బతుకమ్మనే పేర్చి బతుకమ్మతో గంగమ్మ తల్లిని చెరువు కట్టల వద్దకు తీసుకెళ్లి సబ్బన్న జాతుల వారు ఒకే వేదికపైకి చేరుకోవడంతో గ్రామాలలో పట్టణ కేంద్రంలో సంతోషాలు వెలిబుచ్చాయి. చిన్నారులతో మహిళలు బతుకమ్మను ఆడుతూ సంబరాలను అకాశాన్ని మిన్నంటే విధంగా విద్యుత్తు వెదజల్లే కాంతుల మధ్యన సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా తుర్కపల్లి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి నూతన వస్త్రాలను ధరించి గ్రామ ప్రధాన చౌరస్తాలో బతుకమ్మ ఆటలు ఆడి అనంతరం పోయి రావమ్మ గౌరమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేసి వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల, ఎంపీటీసీలు బోర్రెడ్డి వనజ, సర్పంచ్ పడాల వనిత, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూరు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో వారి నివాసంలో శనివారం మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతర నవీన్ రిడ్డి, సిరబోయిన మల్లేష్ యాదవ్, బుగ్గ శ్రీనివాస్, గడ్డం వెంకటేష్, పల్లె శ్రీనివాస్, ప్రతి కంఠం గౌతమ్ రాజు, భాస్కరుని వంశీధర్ రాజు, జంపాల నాగచందర్, శివ రమేష్, భాస్కర్, మంజూరు ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



ప్రతి ఏటా అమావాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమయ్యే బతుకమ్మ వేడుకలు, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలతో ముగిశాయి. సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించిన మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ గంగమ్మ ఓడికి చేరింది.

## రాజాపేటలో సద్దుల బతుకమ్మ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుండి వేడుకలు ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పూలను సేకరించి పోటీపడుతూ బతుకమ్మలను అందంగా పెద్దగా ఏర్పాటు చేశారు. రాజాపేటకు చెందిన ఉప్పల స్వప్న శ్రీదుర్గామాత అమ్మవారి బతుకమ్మను ఏర్పాటు చేసి ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వినూత్నంగా సద్దుల బతుకమ్మను తయారు చేయడం పట్ల అందరి మన్ననలు పొందారు. బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో దేవాలయాల వద్ద ప్రత్యేక స్థలాలలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా బంధువులు ఆప్తులు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న స్థానికులు గ్రామాలకు వచ్చి పండుగలో పాల్గొన్నారు. కొత్త బట్టలు ధరించి బతుకమ్మ పాటలు



పాడుతూ చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. అనంతరం సమీప కాలువలు చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. పండుగ సందర్భంగా గ్రామపంచాయితీ వారు తగు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా జూకంటి వీరయ్య

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జూకంటి వీరయ్యను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా అదివారం నియమించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించారు. తన ఎన్నికకు సహకరించిన బీర్ల ఐలయ్యకు జిల్లా అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఐలయ్య గెలుపు శాయ శక్తుల కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు భూపతి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేశం, మాజీ సర్పంచ్ బక్కయ్య, సీతాల వీరయ్య, నరసింహులు, తిరుపతి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్ అన్నారు. అదివారం పట్టణంలోని ఈదులగూడెంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బతుకమ్మ వేడుకలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మహిళలకే ప్రతీకంగా నిర్వహించుకునే బతుకమ్మ గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకతో ముగిసాయి.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వీధులు పూల వనంగా మారాయి.మహిళలు యువతులు,చిన్నారులు,నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాడారు.అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో నిమగ్నం చేశారు.తంగేడు గునుగు పూలు బంతిపూలు పట్టుకుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు.బతుకమ్మతో గౌరమ్మను నుంచి పాటలు పాడి ఆటలు ఆడారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు కష్టసుఖాలు,ప్రేమ,స్నేహ ఈ బంధం ఆప్యాయతలు భక్తి భయం చరిత్ర పురాణాలు మేళ వించాయి.మనలోని వివిధ గ్రామంలో



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.గ్రామాల్లో వీధిలైట్లతో సుందరంగా అన్ని ఏర్పాట్లు చేశారు.

# మంథని వార్త

## బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల ఇంఛార్జీ తోట మధూకర్, తోట పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దువాసి రవిందర్, అడప అశోక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీవిజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, మాజీ ఎంపిటిసి పర్వతాలుయాదవ్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:



యువత చదువుపై దృష్టి పెట్టి ప్రభుత్వ కొలువులు సాధించాలని సూర్యాపేట డీఎస్పీ శ్రీ నాగభూషణం అన్నారు. శనివారం రాత్రి భక్తలాపురం గ్రామంలో చైతన్య వేదిక వారు నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా బీరవోలు శ్రీహర్ష ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ యువతపై తల్లీదండ్రులు పెట్టుకున్న ఆశలను చదువు ద్వారానే సాకారం చేసుకోవచ్చునని తెలిపారు. చదువు కోవడానికి పెదరీకం అడ్డుకాదని ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆహ్వానించిన చైతన్య వేదిక సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచి, సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, నల్లపు రాంమ్మూర్తి, గోపాల్‌దాస్ శ్రీరాములు, పసుపులేటి రమేస్, నాయుడు, నెమ్మాది ఆడివయ్య, క్రాంతి రణదీర్, గోపాల్‌దాస్, సాయికుమార్, నెమ్మాది లింగరాజు, సతీస్, జానకిరాములు, వార్డు మెంబర్ ఉపేందర్, పీరయ్య, పసుపులేటి నవ్యక్రాంతి, జుట్టుకొండ వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పువ్వుతో బతుకమ్మలను పేర్చి నూతన వస్త్రాలు, ఆభరణాలు ధరించి బతుకమ్మ ఆటలు ఆడారు. తెలంగాణ ప్రాంతంలో ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ తొమ్మిది రోజుల అనంతరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బతుకమ్మ పండగతో గ్రామాల్లో పండుగ వాతావరణం పులకరించింది. గ్రామాలు డీజె సౌండ్స్, బతుకమ్మ ఆట పాటలతో మారు మోగాయి. చందుర్తి మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ నేపథ్యంలో బతుకమ్మ ఆటలకు గ్రామ పంచాయతీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ ఆటలు ఆడిన అనంతరం స్థానిక చెరువుల్లో, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి సాంప్రదాయబద్ధంగా సత్తిపిండిని పంచి వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా నర్సయ్య

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా చిర్నేని నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యా డు.ప్రధాన కార్యదర్శిగా గాండ్ల రమేష్,గౌరవ అధ్యక్షులుగా జెల్ల బుచ్చన్నలు ఎన్నికయ్యా రు.నూ తనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని యూని యన్ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు ఆదివారం మహిషాసుర మర్ద్దని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామంలో యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా గ్రామాల్లో కూడా దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పిరెడ్డి మనోహర్ రెడ్డి, మ్యాకల రాజు, తాళ్లపల్లి కాశీనాథం, చింతపల్లి సంతోష్ రెడ్డి, గంప పవన్, ముస్కు మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులున్నారు.

## అమ్మవారికి పూలంగి సేవా

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం 8వ రోజు మహాగౌరి దేవి,పూలంగి సేవలో భక్తులకు దర్శనమిచ్చారు.పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ ఆలయం ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ చక్ర సమేత గాయత్రి దుర్గాదేవికి ఉదయం నిత్యపూజ,మంత్రపుష్పం,మాతలకు సుహాసిని పూజ,చండి హావనం,జీవనలక్ష్మి బతుకమ్మ పూలంగి సేవలో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని పూలంగి సేవలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలంగి సేవలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దసరా పండుగ గురించి విశిష్టత తెలుపుతూ దుర్గాదేవి తొమ్మిది రోజుల పాటు రాక్షసులను వెంటాడి సంహరించిందని, పదవ రోజు రాక్షసులపై విజయం సాధించిందని, దానికి గుర్తుగా దసరా పండుగ (విజయ దశమి) జరుపుకు ంటు న్నారన్నారు. తొమ్మిది రోజు లు నవరాత్రి పూజల్లో పునీ తుడై జీవుడు దశమి తిథి పూజల్లో విద్యాశక్తి అనుగ్రహాన్ని పొందు తాడని పురాణాలు ఉచరిస్తున్నా యన్నారు. దసరా పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరు అనందోత్సవాల నడుమ జరుపుకోవాలని కోరారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ

ఆలేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిదిలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో దుర్గమాత దేవి ఆవరణంలో బతుకమ్మను గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారు చేశారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సమీప పెద్ద



వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేస్, కౌన్సిలర్ బేతి రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ ఫస్ట్ అడిషనల్ సెషన్ జడ్జి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కరీంనగర్ జడ్జీ శ్రీ వాణి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనంతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకపల్లి పవన్, పోసాని రాజులు ఉన్నారు.

## ఎంగిలపూల బతుకమ్మతో షురువై.. సద్దుల బతుకమ్మతో సంబరంగా గౌరవమ్మను సాగానంపారు





### - పూల వనాలుగా మారిపోయిన గ్రామాలు..
### మహిళల ఆటపాటలతో హోరెత్తిన పల్లెలు.. పట్టణాలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సద్దుల బతుకమ్మకు పండుగకు ఉన్నప్రాధాన్యత అంత ఇంత కాదు.. ప్రకృతిలో లభించే సప్త వర్ణాల పుష్పాలనే పంచభూతాలుగా స్వీకరించి, భగవంతునిగా కొలుస్తారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ ఆటలు, అత్యంత భక్తి శ్రద్దలతో కొనసాగి ఆదివారం సద్దుల బతుకమ్మతో గౌరవమ్మను తిరొక్క పూలతో బతుకమ్మలుగా పేర్చి, కూర్చి పసుపు ముద్దను గౌరవమ్మను చేసి, గుమ్మడి పూవ్వు గౌరవమ్మను ఆనవాయితీగా పేర్చి, గ్రామాలలో పట్టణాలలో ఆడిన బతుకమ్మ ఆటలు ఆబాలగోబాలాన్ని సృషించాయి. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాలలో, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మహిళలు, పిల్లలు, వృద్దులు అని తేడా లేకుండా వేలాది సంఖ్యలో మహిళలు మేళాతాళాలతో బతుకమ్మలను ఎత్తుకుని పాఠశాల, కళాశాల మైదానాల వద్దకు చెరువులు, కుంటలు, గట్ల విశాల మైదాన ప్రాంతాలకు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను చేతపట్టి 4-6 గంటల సమయంలోపు ఆటలాడే ప్రధేశాలకు చేరుకున్నారు. స్థానిక గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల పాలకవర్గాలు మహిళల కోసం ప్రత్యేకంగా చదును చేసిన ప్రదేశాలు, హైమాక్స్ లైట్లు, హైడ్రోజన్ బల్బులతో రంగురంగులతో మిరిమిట్లు కొలిపే రంగు రంగుల సిరిస్ బల్బులను ఏర్పాటు చేసారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువు, అబాది జమ్మికుంట, కొత్తపల్లి హైస్కూల్, హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు అనేక చోట్ల ఏర్పాటు చేయగా, హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ప్రభుత్వ పాఠశాల మైదానం, చిలకలవాగు, రంగనాయకుల గుట్ట వద్ద బతుకమ్మ ఆటలకు ఘనంగా ఏర్పాట్లు చేసారు. మహిళలు అంబరాన్నంటే సంబరాలతో రాత్రి 10గంటల వరకు ఉత్సాహాన్ని నింపే జోష్‌తో ఆటలు ఆడి, పాటలు పాడారు. ఎక్కడ చూసిన మహిళలు తమ తోటి చిన్ననాటి స్నేహితులను కలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి బతుకమ్మఆటలు, ఇనాటి డిజె సౌండ్స్ పాటల బతుకమ్మ ఆటలు చర్చించసాగారు. సంవత్సరం క్రితం కలుసుకున్న మిత్రులు అదే ప్రదేశంలో కలుసుకోవడం సంబరాలను నింపాయి. బతుకమ్మ ఆడుతున్న మహిళలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలపడానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబులు సుడిగాలిలా పర్యటించి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అడుగడుగున మహిళలు, రాజకీయ పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలు హక్కున చేర్చుకున్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి, సిఐ రమేష్, జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. మున్సిపాలిటీలో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, హుజురాబాద్‌లో మున్సిపల్ చైరమ్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

# సంబురంగా సద్దుల బతుకమ్మ



బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ అడుకుతున్న మహిళలు

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ తోమ్మిదో రోజు అదివారం కనులపండుగా సాగింది.మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాడవాడల చౌరస్తాలలో బతుకమ్మ అటపాటలతో అడుతున్నారు.వేంకటేశ్వర అలయం, వైశ్యభవన్, శాంతినగర్, సుభాష్‌నగర్, పాతబస్టాండ్‌లలో మహిళలు పెద్దపెద్ద బతుకమ్మలను అటపాటలతో అడుకున్నారు.అనంతరం మానేరు నది తీరనా మున్సిపల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మఘాట్ వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు చేరుకోని బతుకమ్మ అటపాటలతో అడిన్నారు.అనంతరం బతుకమ్మలను ఘాట్‌లో నిమజ్జనం చేశారు.దండియా అటలు అడిన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ,టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.





## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న జగిత్యాల ఎస్పీ



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్ తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదములు అందించి ఆశీర్వదించారు. ఆలయ సహాయ ఈవో బుద్ధి శ్రీనివాస్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.26,64,945/- రూపాయలు నగదు

### - 68.16 లీటర్ల లిక్కర్ సీజ్ - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.గడిచిన 24 గంటల్లో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం రూ.26,64,945/- రూపాయలు నగదు,68.16 లీటర్ల విలువగల లిక్కర్ సుమారుగా అంచనా విలువ రూ.25,850/-,90.62 గ్రాముల బంగారం సుమారుగా అంచనా విలువ రూ.5,48,879/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన,ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



**కథలాపూర్, ప్రభాతవార్త:** కథలాపూర్ మండలంలోని కల్వకోట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కార్లను, వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్ట్ వద్దకు వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, అలసత్వం వహించకూడదన్నారు. ఆయన వెంట కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, కథలాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ తదతరులున్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా తెప్పోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా తెపోత్సవం నిర్వహించారు. శ్రీ దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఆలయంలో 8 రోజులుగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి, ఆలయం లోపల నుంచి ధర్మగుండం వరకు పల్లకిలో తరలించారు. పువ్వులతో అందంగా అలంకరించిన హంసవాహనంపై ధర్మ గుండంలో తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.